మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 79 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga
Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada



## జూన్ 24 నుంచి పార్లమెంట్ సమావేశాలు

### సభ్యుల ప్రమాణం..కొత్త స్పీకర్ ఎంపిక



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):
కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువుతీరిన వేళ, పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను కూడా నిర్వహించేందుకు కసరత్తు మొదలయ్యింది. ఈ క్రమంలో లోక్‌సభ కార్యకలాపాలు నిర్వహించేందుకు మిగతా 2లో..

ప్రియాంక పోటీ చేసివుంటే

## మోడీ ఓడిపోయేవారు

### రాయబరేలి పర్యటనలో రాహుల్ సంచలన వ్యాఖ్య



లక్నో, జూన్ 11 (ప్రజా మంటలు):
ఈ ఎన్నికల్లో వారణాసి నుంచి ప్రియాంకగాంధీ పోటీ చేసి ఉంటే.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓడిపోయేవారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కనీసం రెండు, మూడు లక్షల ఓట్ల తేడాతో తన సోదరి చేతిలో పరాజయం పాలయ్యేవారని చెప్పారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో నిర్వహించిన ప్రత్యేక సభలో పాల్గొన్న రాహుల్, ప్రియాంక గాంధీలు.. లోక్‌సభ ఎన్నికల్లో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంటులో భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమి బలాన్ని తగ్గించేందుకు రాయ్‌బరేలీ, అమేఠీలతోపాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లో 'ఇండియా' కూటమి పార్టీలన్నీ ఐకమత్యంతో పోరాడాయి' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఎన్నికల్లో మెరుగైన ఫలితాల విషయంలో అహం ప్రదర్శించబోమని, ప్రజాప్రయోజనాల కోసం కృషి చేస్తామని తెలిపారు. అయోధ్య రామమందిర ప్రతిష్ఠాపన కార్యక్రమంలో సామాన్యులను విస్మరించి.. పారిశ్రామికవేత్తలు, ఇతర ప్రముఖులకే మోదీ ప్రాధాన్యం ఇచ్చారని.. అందుకే అక్కడ భాజపాకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని వ్యాఖ్యానించారు. అమేఠీ, రాయ్‌బరేలీల్లో హస్తం పార్టీకి ప్రజలు చరిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టారని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. ఈ రోజు దేశమంతా అవధ్ (అయోధ్య) వైపు చూస్తోందని.. స్వచ్ఛమైన, అంకితభావంతో కూడిన రాజకీయాలు అవసరమనే సందేశాన్ని ఈ ప్రాంతం చాటిచెప్పినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో రోజూ రెండు, మూడు గంటలు మాత్రమే నిద్రకు కేటాయించి, మిగతా సమయంలో పార్టీ కార్యక్రమాల్లో నిమగ్నమయ్యానని చెప్పారు. కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ శ్రేణుల సమన్వయంతోనే యూపీలో భారీ విజయాలను నమోదు చేసినట్లు చెప్పారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కంచుకోటలైన రాయ్‌బరేలీ నుంచి రాహుల్‌గాంధీ, అమేఠీ నుంచి కిశోరీలాల్ శర్మ గెలుపొందిన విషయం తెలిసిందే. అయోధ్య క్షేత్రం ఉన్న ÷జాబాద్‌లో కమలం అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ లల్లూ సింగ్‌పై ఎస్పీ దళిత నేత అవధేశ్ ప్రసాద్ విజయం సాధించారు. మరోవైపు.. యూపీలోని మొత్తం 80 స్థానాల్లో ఎస్పీ 37, కాంగ్రెస్ 6 సీట్లు సాధించాయి. భాజపా 33 స్థానాలకే పరిమితమైంది.

## రామోజీ మరణం తీరని లోటు

### కుటుంబ సభ్యులకు సిఎం రేవంత్ పరామర్శ



హైదరాబాద్, (ప్రజా మంటలు):
రామోజీ గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు కుటుంబ సభ్యులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరామర్శించారు. గుండె సంబంధిత సమస్యలతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చేరిన రామోజీరావు చికిత్స పొందుతూ శనివారం తుది శ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఆరోజు సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటనలో ఉండటంతో రామోజీ రావు పార్థివదేహానికి నివాళులర్పించ లేకపోయారు. రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో రామోజీరావు అంత్య క్రియలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఫిల్మ్‌సిటీలోని ఆయన నివాసానికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. రామోజీరావు చిత్రపటం వద్ద నివాళులర్పించారు. రామోజీరావుతో తనకున్న అనుబంధాన్ని 'ఈనాడు' ఎండీ కిరణ్, మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్, రామోజీ ఫిల్మ్‌సిటీ ఎండీ విజయేశ్వరితో పంచుకున్నారు. రామోజీరావు వ్యక్తి కాదు వ్యవస్థ.. ఆయనకు ప్రత్యామ్నాయం లేదన్నారు. రామోజీ చూపిన మిగతా 2లో..



## గొర్రెల స్కామ్‌లో కొనసాగుతున్న విచారణ



2లో..

## నేడు టెట్ ఫలితాల విడుదల



### ఫోన్ ట్యాపింగ్ కేసులో ఛార్జిషీటు దాఖలు



హైదరాబాద్, (ప్రజా మంటలు):
తెలంగాణలో సంచనలం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి మిగతా 2లో..

విచారణకు హాజరైన వారంతా

## అఫిడవిట్లు ఇవ్వాలి

### కాళేశ్వరం కమిషన్ చీఫ్ పీసీ ఘోష్ వెల్లడి

2లో..

## నీట్ పరీక్ష రద్దు చేయడం కుదరదు

**దానికున్న ప్రతిష్టను దెబ్బతీయడమే అవుతుంది**

**నీట్ అక్రమాలపై పిటిషన్‌ను విచారించిన సుప్రీం**

**విచారణను జూలై 8కి వాయిదా వేసిన ధర్మాసనం**



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):
వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యూజీ - 2024 పరీక్షల్లో అవతవకలు జరిగినట్లు గత కొన్ని రోజులుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్న క్రమంలోనే నీట్ ప్రవేశ పరీక్షను రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ అమనుల్లాతో కూడిన వెకేషన్ బెంచ్ మంగళవారం విచారణ జరిపింది. పరీక్షను రద్దు చేయడం అంత సులువు కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఇది మీరు అనుకున్నంత సులభం కాదు. అలా చేస్తే పరీక్షకు ఉన్న గౌరవం, పవిత్రత దెబ్బతింటాయి. అందువల్ల ఈ ఆరోపణలపై మాకు సమాధానాలు కావాలని ధర్మాసనం పేర్కొంది. దీనిపై స్పందన తెలియజేయాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి నోటీసులు జారీ చేసింది. ఇక, ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల కౌన్సిలింగ్ ప్రక్రియపై స్టే ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరించింది. అనంతరం దీనిపై తదుపరి విచారణను జులై 8వ తేదీకి వాయిదా వేసింది. ఆలోగా ఎన్‌టీఏ తమ సమాధానం తెలియజేయాలని కోర్టు ఆదేశించింది. ఈ ఏడాది మే 5వ తేదీన నీట్ యూజీ –2024 ప్రవేశ పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే. జూన్ 4న ఫలితాలను ప్రకటించారు. అయితే తొలుత జూన్ 14న ఫలితాలను వెల్లడిస్తామని చెప్పి.. అంతకంటే ముందే ఓట్ల లెక్కింపు జరుగుతుండగా విడుదల చేయడం వివాదానికి దారితీసింది. ఈ ఫలితాల్లో 67 మంది విద్యార్థులకు మిగతా 2లో..

## గత ఐదేళ్లు విపత్కర పరిస్థితులు ఎదుర్కొన్నాం

**కష్టాల్లో ఉన్న ఎపిని గాడిలో పెట్టే బాధ్యత చంద్రబాబుదే**

**బాబు అనుభవం ఎపి అభివృద్ధికి దోహదపడుతుంది**

**కలసికట్టుగా కూటమిని గెలిపించాం...అభివృద్ధి చేసి చూపుదాం**

**కూటమి భేటీలో జనసేనాని పవన్ కళ్యాణ్ వెల్లడి**


**జనసేన శాసనసభాపక్ష నేతగా పవన్ కళ్యాణ్**

**ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఎమ్మెల్యేలు**




అమరావతి,జూన్11 (ప్రజా మంటలు):
గత ఐదేళ్లుగా ఆంధ్రప్రదేశ్ విపత్కర పరిస్థితులు ఎదుర్కొందని జనసేనాని పవన్ కళ్యాణ్ అన్నారు. ఎన్డీయే కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా చంద్రబాబు పేరును పవన్ ప్రతిపాదించారు. కష్టాల్లో ఉన్న ఏపీని గాడిన పెట్టేందుకు చంద్రబాబు లాంటి అనుభవజ్ఞుడైన నాయకుడు అవసరం అని చెప్పారు. అనంతరం చంద్రబాబును పవన్ ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. విజయవాడ ఏ కన్వెన్షన్ హాలులో మంగళవారం ఎన్డీయే కూటమి ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. చంద్రబాబును ఎన్డీయే కూటమి శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ తీర్మానాన్ని గవర్నర్‌కు పంపనున్నారు. ఆయన ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానం పంపనున్నారు. అనంతరం బుధవారం ఉదయం 11:27 గంటలకు ఏపీ సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేస్తారు. ఎన్నికల్లో కూటమి అద్భుత మెజార్టీతో 164 అసెంబ్లీ స్థానాలు, 21 లోక్ సభ స్థానాలను దక్కించుకుందని జనసేనాని పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ విజయం దేశం మొత్తానికి స్ఫూర్తినిచ్చిందని చెప్పారు. 'కూటమి ఎలా ఉండాలో అందరం కలిసికట్టుగా చూపించాం. కక్ష సాధింపులు, వ్యక్తిగత దూషణలకు సమయం కాదు. 5 కోట్ల మంది ప్రజలు మనందరిపై నమ్మకం పెట్టుకున్నారు. అభివృద్ధిని సమష్టిగా ముందుకు తీసుకెళ్లాలని పవన్ పిలుపునిచ్చారు. ఎన్నికల్లో తెదేపా, జనసేన, భాజపా కూటమి కలిసి కట్టుగా పోరాడి అద్భుత విజయాన్ని సొంతం చేసుకుందని చెప్పారు. కూటమి శాసన సభాపక్ష నేతగా చంద్రబాబు పేరును ప్రతిపాదించిన అనంతరం పవన్ మాట్లాడారు.
'తెదేపా, జనసేన, భాజపా ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు. అందరం కలిసికట్టుగా పోరాడి అద్భుతమైన మెజారిటీలతో గెలిచాం. 164 శాసనసభ స్థానాలు, 21 ఎంపీలను ఎన్డీయే కూటమి దక్కించుకుంది. అద్భుతమైన విజయం ఇది. కూటమి అంటే ఎలా ఉండాలో రాష్ట్ర ప్రజలు కలిసికట్టుగా చూపించారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వం అని ఇప్పటం సభలో చెప్పాం..అదే మాటపై నిలబడ్డాం. ఒడుదొడుకులు ఎదుర్కొన్నాం.. తగ్గాం.. ప్రజల్లో నమ్మకాన్ని పెంచి అద్భుతమైన మెజారిటీతో ప్రభుత్వాన్ని స్థాపించ బోతున్నాం. కక్ష సాధింపులకు, వ్యక్తిగత దూషణలకు ఇది సమయం కాదు. మనందరం సమష్టిగా ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలి. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలి. సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, శాంతి భద్రతల విషయంలో బలంగా నిలబడతామని చెప్పాం. ఉమ్మడి మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను బాధ్యతగా ముందుకు తీసుకెళ్లాల్సిన మిగతా 2లో..

## ప్రజా నాడి




## నేటి చంద్రబాబు ప్రమాణానికి మోడీ రాక

**మోడీతో పాటు అమిత్ షా పర్యటనా ఖరారు**

**మోడీ రాకతో భారీగా బందోబస్తు ఏర్పాటు**

**పలువు ఎన్‌డిఎ పాలిత సిఎంల రాక**

**తెలంగాణ సిఎం రేవంత్‌కు ఆహ్వానం లేనట్లే**



అమరావతి,జూన్11 (ప్రజా మంటలు):
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ పర్యటన ఖరారైంది. ఈనెల 12న కేసరపల్లి ఐటి పార్కు ప్రాంగణంలో జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని మోడీ హాజరు కానున్నారు. 12వ తేదీ ఉదయం 8.20 గం.లకు ఢిల్లీ నుండి విమానంలో బయలుదేరి ఉ.10.40.గం.లకు గన్నవరం విమానాశ్రయం చేరుకుంటారు. ఉదయం 10.55 గం.లకు అక్కడ నుంచి ఐటి పార్కు ప్రాంగణానికి చేరుకుని ఉ.11 నుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 12.40 గం.లకు గన్నవరం విమానాశ్రయం చేరుకుని 12.45 గం.లకు విమానంలో భువనేశ్వర్ బయల్దేరి వెళ్తారు. మోదీ పర్యటన నేపథ్యంలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ తెలిపారు. కాగా సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ప్రధాని మోదీతో పాటు, హోం మంత్రి అమిత్ షా హాజరు కానున్నారు. సాధారణంగా ఏదైనా కార్యక్రమానికి మోదీ, అమిత్‌షాల్లో ఒకరు మాత్రమే హాజరు అవుతుంటారు. కానీ దీనికి మాత్రం ఇద్దరూ వస్తున్నారు. ఎన్డీయే కూటమిలో టీడీపీ అధినేత ప్రాధాన్యానికి ఇది నిదర్శనంగా చెబుతున్నారు. మరి కొందరు కేంద్ర మంత్రులు, పొరుగు రాష్ట్రాల సీఎంలు కూడా హాజరవుతున్నట్లు టీడీపీ వర్గాలు తెలిపాయి. తమిళనాడు నుంచి కొందరు మంత్రులతో ఒక సౌహార్ద ప్రతినిధి బృందం హాజరవు తోంది. పోయినసారి జగన్మోహన రెడ్డి ప్రమాణ స్వీకారానికి అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్, తమిళనాడు సీఎం స్టాలిన్ హాజరయ్యారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానాలను ఎన్డీయే కూటమి సీఎంలకే పరిమితం చేయడంతో పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రులు రావడం లేదు. ఈ క్రమంలో తెలంగాణ సిఎం రేవంత్‌కు కూడా ఆహ్వానం పంపకపోవచ్చని తెలుస్తోంది. ప్రమాణస్వీకార వేదికను బాగా విశాలంగా ఏర్పాటు చేస్తున్నారు. సుమారు ఏభై వేల మంది కూర్చోవడానికి వీలుగా మైదానంలో కుర్చీలు ఏర్పాటు చేస్తున్నారు. అంతకు మించి వచ్చిన వారు ప్రాంగణం బయట ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. వారి కోసం ప్రాంగణం బయట డిజిటల్ తెరలు ఏర్పాటు చేస్తున్నారు. వివిధ జిల్లాల్లో మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

## నేటి చంద్రబాబు ప్రమాణానికి మోడీ రాక

వస్తున్న స్పందనను బట్టి ఈ సభకు సుమారుగా లక్ష నుంచి లక్షన్నర మంది హాజరు కావచ్చునని టీడీపీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. పది వేల వాహనాలు రావచ్చునన్న లెక్కతో వాటికి సరిపోను పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేస్తున్నారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ప్రత్యేక అతిథులుగా జగన్ బాధితులు హాజరవుతున్నారు. జగన్ ప్రభుత్వంలో వేర్వేరు కారణాలతో బాధితులుగా మారిన 112 మందిని గుర్తించి, వారికి ప్రత్యేకంగా ఆహ్వానాలు పంపించారు. కర్నూలు జిల్లాలో పోలీసులు వేధిస్తున్నారంటూ కుటుంబంతో సహా సామూహికంగా ఆత్మహత్య చేసుకున్న అబ్దుల్ సలాం బంధువులను ఈ కార్యక్రమం కోసం పిలిచారు. అలాగే, ఎమ్మెల్సీ అనంతబాబు హత్య చేసి డోర్ డెలివరీ చేసిన దళిత డ్రైవరు సుబ్రహ్మణ్యం కుటుంబసభ్యులకు ఆహ్వానం అందింది. కరోనా సమయంలో మాస్కులు అడిగిన నర్సీపట్నం డాక్టర్ సుధాకర్‌ను వేధించి ఆయన చావుకు సర్కార్ కారణమైంది. ఆయన కుటుంబసభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

### గత ఐదేళ్లు విపత్కర పరిస్థితులు ఎదుర్కొన్నాం

అవసరం ఉంది. ఇలాంటి సమయంలో సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడు కావాలి. నాలుగు దశాబ్దాల అనుభవం, అభివృద్ధిపై అపారమైన అవగాహన, పెట్టుబడులను తీసుకొచ్చే సమర్థత, ప్రతిభ, విదేశాల అధ్యక్షులను తెలుగు రాష్ట్రాల వైపు దృష్టి మళ్లించే శక్తి ఉన్న చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి చాలా అవసరం. ఆయన నలిగిపోయారు. జైల్లో చూశాను. అప్పుడు చంద్రబాబు సతీమణి భువనేశ్వరి పడిన బాధను చూశాను. మంచిరోజులు వస్తాయి.. కన్నీళ్లు పెట్టొద్దని చెప్పాను. ఆ రోజులు వచ్చాయి. చంద్రబాబుకు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు చెబుతున్నా.. అద్భుతమైన పాలన అందివ్వాలని కోరుకుంటున్నా అని చెప్పారు. ఈ సందర్భంగా పవన్‌ను చంద్రబాబు ఆలింగనం చేసుకుని ధన్యవాదాలు తెలిపారు.

**జనసేన శాసనసభాపక్ష నేతగా పవన్ కళ్యాణ్**

**ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఎమ్మెల్యేలు**

జనసేన శాసనసభ పక్ష నాయకుడిగా పవన్ కల్యాణ్ ఎన్నికయ్యారు. మంగళవారంఉదయం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన శాసనసభ పక్ష సమావేశం నిర్వహించారు. తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ ఈ సమావేశంలో జనసేన శాసనసభ పక్ష నాయకుడిగా పవన్‌ను ప్రతిపాదించారు. సభ్యులందరూ ఏకగ్రీవంగా బలపరిచారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి 164 సీట్లు సాధించిన విషయం తెలిసిందే. కూటమిలో భాగమైన జనసేన 21 సీట్లు గెలుచుకుంది. అయితే ఈ నెల 12వ తేదీన ఏపీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. చంద్రబాబుతో పాటు మరికొంతమంది కూటమి ఎమ్మెల్యేలు కూడా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. జనసేన నుంచి 4 మంత్రి పదవులను అడుగుతారని తెలుస్తోంది. పవన్‌కు డిప్యూటీ సీఎం పదవి ఖరారైనట్టు సమాచారం. తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్‌కు సైతం మంత్రి పదవి

దక్కనుందని టాక్. అయితే సోషల్ మీడియాలో మరో రెండు పేర్లు కూడా ప్రచారంలో ఉన్నాయి. వాటిలో అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌లను మంత్రులుగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయని జోరుగా ప్రచారం జరుగుతోంది. జనసేన కేంద్ర కార్యాలయంలో సోమవారం పవన్ కళ్యాణ్ కీలక నేతలతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై పవన్ చర్చించారు. మంత్రి వర్గంలో పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్‌తో పాటు మరో ఇద్దరు ఎమ్మెల్యేలు ఎవరనే దానిపైనా చర్చించినట్టుగా తెలుస్తోంది.

## నీట్ పరీక్ష రద్దు చేయడం కుదరదు

ఆలిండియా మొదటి ర్యాంక్ రాగా, వారిలో ఒకే పరీక్ష కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం పలు అనుమానాలకు దారితీసింది. ఈ పరీక్షలో పేపర్ లీకేజీ జరిగిందని, ఫలితాల్లోనూ అక్రమాలు చోటుచేసుకున్నాయని కాంగ్రెస్ సహా పలు విపక్షాలు ధ్వజమెత్తాయి. దీంతో ఆరోపణలపై విచారణకు యూపీఎస్సీ మాజీ ఛైర్మన్ సారథ్యంలో నలుగురు సభ్యులతో కమిటీ వేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ క్రమంలోనే దీనిపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి.

## జూన్ 24 నుంచి పార్లమెంట్ సమావేశాలు

### సభ్యుల ప్రమాణం..కొత్త స్పీకర్ ఎంపిక

స్పీకర్‌ను ఎన్నుకోవాల్సి ఉంది. అంతకంటే ముందుగా కొత్తగా ఎన్నికైన ఎంపీలు ప్రమాణస్వీకారం చేయాల్సి ఉంది. వీటికోసం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. జూన్ 24 నుంచి జులై 3 వరకు వీటిని నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. జూన్ 24-25 తేదీల్లో ఎంపీల ప్రమాణ స్వీకారం, జూన్ 26న స్పీకర్ ఎన్నిక ఉండొచ్చని సమాచారం. ఈ సమయంలో స్పీకర్ పదవి ఎవరికి దక్కొచ్చనే అంశం ఆసక్తిగా మారింది. మోదీ 3.0 ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా ఉన్న తెదేపా, జేడీయూ ఆ పదవిని ఆశించినట్లు వార్తలు వచ్చాయి. ఇండియా కూటమి పార్టీలు సైతం స్పీకర్ పోస్టుకు పట్టుబట్టాలని వీరిపై ఒత్తిడి తేవడం గమనార్హం. మరోపక్క, రాజస్థాన్ కోటా స్థానం నుంచి లోక్‌సభకు ఎన్నికైన ఓం బిర్లాకు మరోసారి అవకాశం ఇవ్వొచ్చన్న అంచనాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ భాజపా అధ్యక్షురాలు పురందేశ్వరి పేరు కూడా ప్రచారంలో ఉంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ఛార్జిషీటు దాఖలు

మార్చి 10న ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు.. ఇప్పటి వరకు ప్రణీత్‌రావు, భుజంగరావు, తిరుపతన్న, రాధాకిషన్‌రావును అరెస్టు చేశారు. ఛార్జిషీట్‌లో ఆరుగురిని నిందితులుగా పేర్కొన్నారు. మరో వైపు అడిషినల్ ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న నాంపల్లి కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. రాజకీయ దురుద్దేశంతోనే అరెస్టు చేశారని, కేసులో సాక్ష్యాధారాలను కోర్టుకు సమర్పించలేదని పిటిషనర్ తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తెచ్చారు. ఛార్జిషీట్ దాఖలు చేసినప్పటికీ ఇంకా విచారించాల్సి ఉన్నందున నిందితులకు బెయిల్ మంజూరు చేయొద్దని పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) కోర్టును కోరారు. బెయిల్ పిటిషన్లపై వాదనలు పూర్తి కావడంతో బుధవారం తీర్పు వెల్లడించనున్నట్టు నాంపల్లి కోర్టు స్పష్టం చేసింది.

## విచారణకు హాజరైన వారంతా అఫిడవిట్లు ఇవ్వాలి

### కాళేశ్వరం కమిషన్ చీఫ్ పీసీ ఘోష్ వెల్లడి

హైదరాబాద్, (ప్రజా మంటలు):

ఈ నెల 25వ తేదీలోపు తమ విచారణకు హాజరైన వారందరూ అఫిడవిట్లు ఫైల్ చేయాలని, తప్పుడు అఫిడవిట్లు ఇస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కాళేశ్వరం కమిషన్ చీఫ్ పీసీ ఘోష్ చెప్పారు. మంగళవారం ఆయన జలసౌధలో మీడియాతో చిట్ చాట్ చేశారు. తాజాగా 20 మందితో సమావేశమైనట్టు తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన, తెలిసిన అంశాలన్నింటినీ అఫిడవిట్ రూపంలో ఇవ్వాలని చెప్పామని అన్నారు. రెండురోజుల పాటు ఇంజినీర్లతో సమావేశమైనట్టు తెలిపారు. రేపటి నుంచి ఏం చేయాలనేదానిపై జాబితాను సిద్ధం చేస్తామని అన్నారు. త్వరలో నిర్మాణ సంస్థలనూ విచారణకు పిలుస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరూ నిబంధనల ప్రకారమే వ్యవహరించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో అధికారుల పేర్లు ఉంటే వారికి కూడా నోటీసులు ఇస్తామని ఘోష్ వెల్లడించారు. బ్యారేజీలు సరిగా పనిచేస్తే ప్రజలకు ఎంతో లాభం జరుగుతుందని అన్నారు. ఎక్కడో ఏదో తప్పుడు లెక్కల వల్ల ఇలా జరిగినట్టు అనిపిస్తోందని తెలిపారు.

## రామోజీ మరణం తీరని లోటు

మార్గంలో వారి కుటుంబ సభ్యులు, సంస్థలు ప్రజల తరపున నిలబడాలని ఆకాక్షించారు. ఆయన ఆలోచనా విధానాలకు అనుగుణంగా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని రేవంత్‌రెడ్డి చెప్పారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, మల్‌రెడ్డి రంగారెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు సీఎం వెంట ఉన్నారు. అలాగే దివంగత రామోజీరావుకు త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి నివాళులర్పించారు. రామోజీ ఫిల్మ్‌సిటీలోని ఆయన నివాసానికి వచ్చిన ఇంద్రసేనారెడ్డి.. రామోజీరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలుగు ప్రజలు అభిమానించే రామోజీరావు.. అందరికీ ఆర్యప్రాయుడని తెలిపారు. ఆయన మరణం తెలుగు ప్రజలకు తీరని లోటని అన్నారు. రామోజీరావుతో తనకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

## తూర్పు ఆఫ్రికా దేశమైన మలావీలో ఘోరం

**విమాన ప్రమాదంలో ఉపాధ్యక్షుడు దుర్మరణం**

**భార్య సహా..తొమ్మిదిమంది మృత్యువాత**



న్యూఢిల్లీ,జూన్11(ప్రజా మంటలు):

తూర్పు ఆఫ్రికా దేశమైన మలావీ ఉపాధ్యక్షుడు సౌలోస్ చిలిమా (51) విమాన ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఆయన భార్యతో సహా విమానంలో ప్రయాణిస్తున్న తొమ్మిది మంది కూడా ప్రాణాలు కోల్పోయారు. మలావీ అధ్యక్షుడు లాజరస్ చక్వేరా కార్యాలయం మంగళవారం నాడు ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించింది. ఒకరోజు జాతీయ సంతాప దినంగా ప్రకటించారు. సంఘటన వివరాల ప్రకారం, మలావీ మాజీ అటార్నీ జనరల్ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు చిలిమా సహా మరో తొమ్మిది మంది సైనిక విమానంలో ప్రయాణిస్తుండగా సోమవారం అదృశ్యమైంది. ప్రతికూల వాతావరణం కారణంగా ఉత్తర నగరమైన జుజులో విమానం ల్యాండ్ కావడంలో విఫలమైంది. దీంతో రాజధాని లిలాంగ్వేకి తిరిగి రావాలని సందేశం అందింది. కానీ విమానం తిరిగి రాకుండానే అదృశ్యం కావడంతో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు పర్వత ప్రాంతంలో విమానం శకలాలను కనుగొన్నారు. ఒక్కరు కూడా ప్రాణాలతో బయటపడకపోవడంతో మలావీలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఇది అత్యంత హృదయవిదారకమైన సంఘటన అని, ఈ విషయం తెలియజేయడానికి విచారం వ్యక్తం చేస్తున్నానని చక్వేరా తెలిపారు. ఈ ఘటనలో ఉపాధ్యక్షుడు సౌలస్ షిలిమా సహా 10 మంది దుర్మరణం చెందినట్లు ఆ దేశాధ్యక్షుడు లాజరస్ చక్వేరా వెల్లడించారు. గల్లంతైన విమానం శకలాలను గుర్తించామని.. అందులో ఎవరూ ప్రాణాలతో లేరని తెలిపారు. మలావీ ఉపాధ్యక్షుడు, మరో తొమ్మిది మందిని తీసుకెళ్తున్న సైనిక విమానం జూన్ 10న అదృశ్యమైంది. రాజధాని లిలోంగ్వే నుంచి బయలుదేరిన ఆ విమానం 370 కిలోమీటర్ల దూరంలోని జుజు అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగాల్సి ఉంది. ప్రయాణ సమయం 45 నిమిషాలు. అయితే, ప్రతికూల వాతావరణం కారణంగా అక్కడ దిగవద్దని, తిరిగి లిలోంగ్వేకు వెళ్లిపోవాలని ఏటీసీ సూచించింది. ఈ క్రమంలోనే రాడార్‌తో విమానం సంబంధాలు తెగిపోయాయి. గల్లంతైన విమానం కోసం మలావీ సైన్యం భారీ సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది. ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ వందల మంది సైనికులు, పోలీసులు, అటవీ అధికారులతో ముమ్మరంగా గాలించింది. పొరుగు దేశాల హెలికాప్టర్లు, డ్రోన్లను రంగంలోకి దించింది. అంగోలా దేశ అంతరిక్ష కేంద్రం సహాయాన్ని కోరింది. అమెరికా, బ్రిటన్, నార్వే, ఇజ్రాయెల్ కూడా సహాయం అందించేందుకు ముందుకువచ్చాయని మలావీ ప్రభుత్వం వెల్లడించింది. ఈ క్రమంలోనే కూలిపోయిన విమాన శకలాలను గుర్తించినట్లు తెలిపింది.

## హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

### పలు ప్రాంతాలు జలమయం

హైదరాబాద్, (ప్రజా మంటలు):



హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. గ్రేటర్ హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో జోరువాన పడింది.. చందానగర్, మియాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో వాన పడుతోంది. కుకట్‌పల్లి, కేపీహెచ్‌పీ, మియాపూర్, ఎల్‌బీ నగర్,ఉప్పల్, కాప్రా, మేడ్చల్‌లో కూడా కుండపోత వాన కురుస్తోంది. భారీ వర్షంతో నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఇక పలు చోట్ల హైదరాబాద్ రోడ్లు చెరువులను తలపించాయి. వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం పడడంతో సికింద్రాబాద్, అల్వాల్, కంటోన్మెంట్, బేగంపేట్, పంజాగుట్ట, అమీర్ పేట్, కూకట్ పల్లి, మాదాపూర్, ఖైరతాబాద్, నాంపల్లి, బషీర్ బాగ్, అబిడ్స్ , నారాయణగూడ, కాంచన్ బాగ్, అలియబాద్, సంతోష్ నగర్, బండ్లగూడ, చాంద్రాయణగుట్ట, ఛత్రినాక, శాలిబండ, ఫలక్ నుమా, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల, కొంపల్లితోపాటు పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షానికి రోడ్లపై వరద నీళ్లు ప్రవహిస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మల్లికార్జున్ నగర్ మల్లికార్జున నగర్, అశోక్ నగర్ ప్రాంతాలలో వర్షానికి కాలనీ రోడ్లు జలమయ మయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇంకా భారీ వర్షం కురిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో అని కాలనీ వాసులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉప్పల్ ప్రాంతంలో వర్షం కురిసి తగ్గడంతో ఒకేసారి రోడ్లపైకి వచ్చిన వాహనాలతో వరంగల్ టూ మేడిపల్లి, ఉప్పల్ రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది.

## సిఎం రేవంత్‌తో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న భేటీ



హైదరాబాద్, (ప్రజా మంటలు):

పట్టభద్ర ఎమ్మెల్సీగా గెలిచిన తీన్మార్ మల్లన్న సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నల్గొండ - వరంగల్ - ఖమ్మం శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విజయం సాధించిన చింతపండు నవీన్ కుమార్ (తీన్మార్ మల్లన్న) మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలి ఎన్నికల్లో ఆయన ఎమ్మెల్సీగా గెలుపొందారు. ఈ సందర్భంగా సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు టెట్ ఫలితాల విడుదల

### అధికారిక వెబ్‌సైట్లో పెట్టనున్న విద్యాశాఖ

హైదరాబాద్, (ప్రజా మంటలు):

తెలంగాణలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ ఫలితాలు జూన్ 12న బుధవారం విడుదల కానున్నాయి. టీచర్ పోస్టుల కోసం ఎదరుచూస్తున్న అభ్యర్థులు టెట్ ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టెట్ రాసిన అభ్యర్థులు ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. రాష్ట్రంలో మే 20 నుంచి జూన 2 వరకు టెట్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. మొదటి సారిసగా ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 11 జిల్లా కేంద్రాల్లో టెట్ పరీక్షలు నిర్వహించారు. టెట్ పరీక్షకు సంబంధించిన ప్రాథమిక కీని జూన్ 3న అధికారులు విడుదల చేశారు. దానిపై అభ్యంతరాలు స్వీకరించి తుది ఆన్సర్ కీని రూపొందించింది. జూన్ 12న ÷నైల్ ఆన్సర్ కీతోపాటు ఫలితాలను వెల్లడించేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఈసారి టెట్ పరీక్షలకు మొత్తం 2,86,381 దరఖాస్తు చేసుకోగా.. వారిలో పరీక్షలకు 2,36,487 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో పేపర్-1 పరీక్షకు మొత్తం 99,958 మంది దరఖాస్తు చేసుకోగా 86.03 శాతం మంది హాజరయ్యారు. అదేవిధంగా పేపర్-2 పరీక్షకు 1,86,423 మంది దరఖాస్తులు చేసుకోగా.. 82.58 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. డీఎస్సీ నియామకాల్లో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉండటంతో ఉపాధ్యాయ ఉద్యోగార్థులు టెట్ పరీక్షకు ప్రాధాన్యమిస్తారు. అలాగే ప్రభుత్వ టీచర్ పోస్టుల నియామకాలకు నిర్వహించే టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్‌టీ) రాసేందుకు టెట్‌లో తప్పనిసరిగా అర్హత సాధించాల్సి ఉంటుంది. కాబట్టి బీఎడ్, డీఎడ్ పూర్తిచేసిన అభ్యర్థులు టెట్ పరీక్షలో మంచి స్కోర్ సాధించేందుకు పోటీపడు తుంటారు. టెట్ పరీక్షలకు సంబంధించి 150 మార్కులకు పేపర్-1, 150 మార్కులకు పేపర్-2 నిర్వహించారు. ఒక్కో పేపరులో 150 ప్రశ్నలు ఉంటాయి. పేపర్-1లో 5 విభాగాలు ఉంటాయి. ఒక్కో విభాగంలో 30 ప్రశ్నలు- 30 మార్కులు కేటాయించారు. ఇక పేపర్-1లో 4 విభాగాలు ఉంటాయి. వీటిలో మొదటి మూడు విభాగాల్లో 30 ప్రశ్నలు- 30 మార్కులు, నాలుగో విభాగానికి 60 ప్రశ్నలు - 60 మార్కులు కేటాయించారు. పరీక్షల్లో అర్హత మార్కులను 60 శాతం, బీసీలకు 50 శాతం, ఎస్సీ-ఎస్టీ-దివ్యాంగులకు 40 శాతంగా నిర్ణయించారు.మరోవైపు టెట్ ఫలితాలను వెల్లడించనుండగా.. తెలంగాణలో 11,062 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ-2024 దరఖాస్తు పక్రియ కొనసాగుతోంది. ఆన్‌లైన్ దరఖాస్తు పక్రియ మార్చి 4న ప్రారంభంకాగా... డీఎస్సీకి ముందు టెట్ నిర్వహణ తప్పనిసరి అని కోర్టు ఆదేశించడంతో ఏప్రిల్ 2తో ముగియాల్సిన గడువును జూన్ 20 వరకు పొడిగించారు. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం జులై 17 నుంచి 31 వరకు టీఎస్ డీఎస్సీ నిర్వహించనున్న సంగతి తెలిసిందే. అయితే డీఎస్సీకి కూడా ఇప్పటి వరకూ పెద్దగా దరఖాస్తులు రాలేదు. పోస్టులు పెరిగినా కొత్తగా వచ్చిన దరఖాస్తులు తక్కువగానే ఉన్నాయి. రాష్ట్రంలో టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం డీఎస్సీని ప్రకటించింది. దీనికి కొత్తగా 37,700 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. గతేడాది 5,089 పోస్టుల భర్తీకి ఇచ్చిన నోటిఫికేషన్ కోసం 1.77 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. దీంతో మొత్తం దరఖాస్తుల సంఖ్య 2.14 లక్షల మంది వరకు దరఖాస్తులు సమర్పించారు. జూన్ 12న టెట్ ఫలితాలు వెలువడితే.. డీఎస్సీ కోసం దరఖాస్తు చేసుకునేవారిక సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

## గొర్రెల స్కామ్‌లో కొనసాగుతున్న విచారణ

### పరారీలో ఉన్న కంట్రాక్టర్ మొహియొద్దీన్

హైదరాబాద్, (ప్రజా మంటలు):

తెలంగాణలో గొర్రెల స్కామ్ దర్యాప్తులో ఏసీబీ అధికారులు దూకుడుపెంచారు. నిందితులను ఏసీబీ అధికారులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. రెండవరోజు మంగళవారం మాజీ పశు సంవర్ధక శాఖ ఎండీ రాంచందర్ నాయక్, ఓఎస్డీ కళ్యాణ్ లను విచారించారు..మొదటిరోజు సోమవారం కస్టడీ విచారణలో రామచందర్.. నోరు మెదపలేదు. అలాగే ఓఎస్డీ కళ్యాణ్ కూడా విచారణకు సహకరించలేదు. గొర్రెల స్కీము యూనిట్ కాస్ట్ పెంపు, దళారుల ప్రమేయంపై ఏసీబీ అధికారులు విచారణ చేస్తున్నారు. ఎవరి ప్రమేయంతో దళారి, భోగస్ కంపెనీతో గొర్రెలను రైతులకు కొనుగోలు చేసి ఇవ్వాలని ఆదేశించారన్న కోణంలో విచారణ కొనసాగుతోంది. రామచందర్, కళ్యాణ్‌లను ఎదురెదురుగా కూర్చోబెట్టి విచారిస్తున్నారు. ఈరోజు కస్టడీ విచారణలో రాజకీయ నాయకుల పాత్ర, ఓఎస్డీ కళ్యాణ్ ఫైల్స్ తరలింపు, కాల్చివేత వీటన్నింటిపై ఏసీబీ అరా తీస్తోంది. కాగా జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న పశు సంవర్ధక శాఖ మాజీ ఎండీ రామ్ చందర్ నాయక్.. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాజీ ఓఎస్డీ కళ్యాణ్ కుమార్‌లను మూడు రోజులపాటు ఏసీబీ కస్టడీకి కోర్టు అనుమతించింది. దీంతో సోమవారం వారిని కస్టడీలోకి తీసుకుని అధికారులు విచారించారు. కాగా గొర్రెల స్కామ్‌లో ఇప్పటికే 10 మందిని నిందితులుగా గుర్తించి పలువురిని అరెస్ట్ చేశారు. గొర్రెల స్కామ్‌లో మొదట రూ. 2.10 కోట్లు దారి మళ్ళినట్టు గుర్తించారు. పశు సంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామ్ చందర్ నాయక్ , ఓఎస్డీ కళ్యాణ్ అరెస్ట్‌తో రూ.700 కోట్ల స్కామ్ జరిగినట్లు ఏసీబీ గుర్తించింది. దీనికి సంబంధించి కీలక ఆధారాలు సేకరించింది. కస్టడీ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. కాంట్రాక్టర్ మోహినుద్దిన్ పరారీలో ఉన్నాడు. అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## చంద్రబాబు ప్రమాణస్వీకారాం

### చిరంజీవికి ప్రత్యేక ఆహ్వానం

అమరావతి, (ప్రజా మంటలు):

ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో నటుడు చిరంజీవికి ప్రత్యేక ఆహ్వానం అందింది. ఈ కార్యక్రమానికి అగ్రకథానాయకుడు చిరంజీవి హాజరుకానున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశిష్ట అతిథిగా హాజరుకావాలని కోరుతూ చిరంజీవికి ప్రత్యేక ఆహ్వానం అందింది. ఈరోజు సాయంత్రం 5 గంటలకు ప్రత్యేక విమానంలో ఆయన విజయవాడ వెళ్లనున్నారు. అక్కడ నుంచి ఉదయం జరిగే ఈ కార్యక్రమానికి వెళ్లనున్నట్లు తెలుస్తుంది. రామ్ చరణ్ కూడా హాజరుకానున్నారు. మరోవైపు చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. బుధవారం ఉదయం 11.27 నిమిషాలకు సీఎంగా బాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు. తెదేపా, జనసేన, భాజపా కూటమి విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ జనసేనకు చిరంజీవి రూ.5 కోట్ల విరాళం ఇచ్చిన సంగతి తెలిసిందే. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించిన తర్వాత కూటమి సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టులు పెట్టారు. పవన్ కల్యాణ్ (ఖజీలిజీని ఐజీ÷ూజీని) కూడా ఎన్నికల ఫలితాల అనంతరం చిరంజీవి నివాసానికి వెళ్లి ఆశీర్వాదం తీసుకున్నారు.

## కారుణ్య నియామక వయస్సు 40 ఏళ్లకు పెంపు

హైదరాబాద్, (ప్రజా మంటలు):

సింగరేణి కారుణ్య నియామక ఉద్యోగార్థులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త వినిపించింది. వారసుల గరిష్ఠ వయోపరిమితిని 35 ఏండ్ల నుంచి 40 ఏండ్లకు పెంచుతూ సింగరేణి యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయాన్ని 2018 మార్చి 9వ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు సింగరేణి వెల్లడించింది.

GOVERNMENT OF TELANGANA
తెలంగాణ ప్రభుత్వము • సర్కార్

# బాలకార్మిక వ్యవస్థ మానవ హక్కుల సమస్య..

## జూన్ 12 ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా...





పేదరికం శాపంగా మారి చిన్నారుల భవితవ్యం అంధకారంగా మారడం. అత్యంత బాధాకరమైన విషయం. ఒక దేశం సుభిక్షంగా అన్ని రంగాలలో ప్రగతి సాధించినప్పుడే నిజమైన అభివృద్ధి. ప్రపంచంలోని చాలా దేశాలలో బాల కార్మిక వ్యవస్థ అనధికారికంగా కొనసాగుతున్న క్రమం అభం శుభం తెలియని చిన్నారులలో శాపంగా మారింది అని చెప్పవచ్చు.

బాలకార్మిక వ్యవస్థ తీవ్రమైన మానవ హక్కుల సమస్య. బాల కార్మికుడు అన్న దానికి సార్వత్రికంగా ఆమోదించిన నిర్వచనం "బాల్యాన్ని నాశనం చేసే రీతిలో బాలుడు లేదా బాలిక పనిచేయడం" చిదులమవుతున్న పసి హృదయాలు, వెంటాడుతున్న ఆర్థిక సమస్యలు దీనికి ప్రధాన కారణం అని చెప్పవచ్చు.. బాలల శారీరక, మానసిక అభివృద్ధికి ఆటంకమై వారికి కనీస అక్షరాస్యతను, వినోదాన్ని కూడా పొందే అవకాశాన్ని ఇవ్వని పనిని, స్థితిని బాలకార్మిక వ్యవస్థ అంటారు. పాఠశాలల్లో విద్య అభ్యసించే రోజులతో అక్షర జ్ఞానానికి నోచుకోకుండా భారమైన శ్రమకు బలైపోతున్న బాలల జీవితాలు మనం సాధించిన అభివృద్ధిని ప్రశ్నిస్తున్నాయి. ఇది అత్యంత బాధాకరమైన పరిస్థితి. ఒకరకంగా నాగరికతకే తలవంపుగా పరిణమించాయి. బాలకార్మిక వ్యవస్థ ఒక్క భారతదేశానికే పరిమితం కాలేదు. అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం బాలకార్మికులు తారసపడక తప్పదు.

ప్రపంచ వ్యాప్తంగా 2000 నాటికి 246 మిలియన్ల మంది బాలకార్మికులు ఉంటే 2012 ముగిసేనాటికి 168 మిలియన్ల మంది ఉన్నారు. మొత్తం బాలబాలికల జనాభాలో 11 శాతం మంది బాలకార్మికులే. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో అత్యధికంగా 77.7 మిలియన్ల మంది బాలకార్మికులున్నారు. సబ్ సహారన్ ఆఫ్రికాలో 59 మిలియన్లు, లాటిన్ అమెరికా, కరీబియన్ ప్రాంతంలో 12.5 మిలియన్లు, ఉత్తర ఆఫ్రికా, మధ్య ప్రాచ్యంలో 9.2 మిలియన్ల మంది బాలకార్మికులు ఉన్నారు. ఇట్టి యొక్క బాల కార్మిక వ్యవస్థ పేద దేశాల్లో బాలకార్మికులుగా మారుతున్న సంఘటనలు ఎక్కువగా నమోదవుతున్నాయి. అయితే జనాభా పరంగా చూస్తే అత్యధిక శాతం అధిక జనాభా కలిగిన దేశాలలో గమనించవచ్చు. ఆసియా పసిఫిక్ దేశాలలో బాలకార్మికుల సంఖ్య భారీగా ఉంది. అయితే సబ్ సహారన్ ప్రాంతంలో బాలకార్మిక జాబితాలో చేరుతున్న సంఘటనలు ఎక్కువగా నమోదవుతున్నాయి. సబ్ సహారన్ ఆఫ్రికాలో ప్రతీ ఐదుగురు బాలబాలికల్లో ఒకరి కంటే ఎక్కువ మంది బాలకార్మికులుగా ఉంటున్నారు.

మన దేశంలో బాలకార్మిక వ్యవస్థ

2001 జనాభా లెక్కల ప్రకారం దేశం మొత్తం మీద 5 నుంచి 14 ఏళ్ల లోపు వయసులో ఉన్న 1.26 కోట్ల మంది బాలబాలికలు ఆర్థిక కార్యకలాపాల్లో (బాలకార్మికులుగా) ఉన్నారు. వీరిలో 12 లక్షల మంది ప్రమాదకర వృత్తుల్లో ఉన్నారు. 2004-05లో జాతీయ నమూనా సర్వే అంచనా ప్రకారం దేశంలో 89 లక్షల మంది బాలకార్మికులున్నారు. 2009-10 లో 5-14 ఏళ్ల వయసున్న బాలకార్మికుల సంఖ్య 49.84 లక్షలు.

%ఖచీ×జఋఖీ% ప్రకారం దాదాపు సగం మంది, ప్రణాళిక సంఘం(%ళ్రీఖఅఅఅస్ర జశీఎఎఱంంఱశీఅ%) అంచనా ప్రకారం సుమారు 43 శాతం మంది బాలబాలికలు ఎనిమిదో తరగతిలోపే బడిమానేస్తున్నారు. షెడ్యూల్డ్ కులాల్లో ఇది 55 శాతం, షెడ్యూల్డ్ తెగల్లో 63 శాతం దాకా ఉందని అంచనా. బడి మానేసిన ప్రతి పిల్లవాడూ అనివార్యంగా బాలకార్మికుడిగానే జీవిస్తున్నాడని వివిధ అధ్యయనాలు తెలియజేస్తున్నాయి.

అనధికారిక గణాంకాల ప్రకారం భారత్ లో 10 కోట్ల మంది బాలకార్మికులు ఉన్నారు. భారతదేశంలో మొత్తం బాలల జనాభాలో 14 శాత మంది వివిధ పనుల్లో చెమటోడ్చుతున్నారని అంచనా. మొత్తం కార్మికుల్లో 4 శాతం మంది బాలలేనని అంచనా.

ప్రతీ పదిమంది బాలకార్మికుల్లో తొమ్మిది మంది వ్యవసాయ సంబంధిత పనుల్లో నిమగ్నమవుతున్నారు. ప్రతి ముగ్గురిలో ఇద్దరు శారీరక హింసకు గురవుతున్నారు. దాదాపు యాభై శాతం మంది ఏదో ఒక రూపంలో భౌతికంగా వేధింపులకు బాధితులవుతున్నారు.

సూరత్ లోని వజ్రాలు చెక్కుడు పరిశ్రమల్లో, శివకాశీలోని మందుగుండు తయారీ పరిశ్రమల్లోనూ, జైపూర్ లోని రాళ్ల చెక్కుడు పనిలోనూ, ఫిరోజాబాద్ అద్దాల పరిశ్రమల్లోనూ, మురాదాబాద్ లోని లోహ పరిశ్రమల్లోనూ, అలీఘర్ లోని తాళాల పరిశ్రమల్లోనూ, మీర్జాపూర్ తివాచీల తయారీలోనూ, మార్కాపూర్ లోని పలకల తయారీ పరిశ్రమలోనూ హీన మైన, హేయమైన వాతావరణంలో బాలకార్మికులు పనిచేస్తున్నారు. పరిశీలించి చూస్తే ఈ పరిశ్రమలన్నీ ప్రమాద భరిత పనులకు సంబంధించినవే. ఎంతో మంది పిల్లలు హొటళ్లలోనూ, దుకాణాలలోనూ, గృహాలలోనూ సేవకులుగా పనిచేస్తున్నారు.

కాశ్మీరులోని తివాచీల పరిశ్రమలో పనిచేస్తున్న వారిలో 60 శాతం మంది క్షయ, ఆస్తమా వ్యాధులతో బాధపడుతున్నట్లు పలు సర్వేలు చెబుతున్నాయి. ఫిరోజాబాద్ గాజుల పరిశ్రమలో పనిచేసే పిల్లలు అస్తమా, బ్రాంకైటిస్, కంటి సంబంధించిన వ్యాధులకు గురవుతున్నారు. శివకాశీలో టపాకాయల పరిశ్రమలలో ప్రమాదాలకు బలైపోతున్నారు. భవన నిర్మాణ రంగంలో పనిచేసే బాలలు ప్రమాదాలు ఎదుర్కొంటున్నారు . భారీ యంత్రాలతో పనిచేసే వారు సరైన శిక్షణ, సరైన భద్రత లోపించడంతో ప్రమాదాల బారిన సంఘటనలు కూడా ఉన్నాయి.

బాల కార్మికులుగా చిన్నారులు మారడానికి కారణాలను పరిశీలించి నట్లయితే.... తల్లిదండ్రుల పేదరికం పిల్లలకు శాపంగా మారుతోంది. పేదరికం వల్ల పిల్లలు తమ మనుగడ కోసమే కాకుండా తమ కుటుంబ అవసరాల కోసం పనిచేయాల్సిన దుస్థితి. పిల్లలను అదనపు ఆదాయం తెచ్చేవారిగా పేద కుటుంబాలు భావిస్తున్నాయి.

తల్లిదండ్రుల నిరక్షరాస్యత: ఎక్కువ మంది తల్లి తండ్రులు నిరక్ష్యరాస్యులు కావడంతో పిల్లల భవిషత్తు ప్రశార్థకంగా మారుతోంది. అర్థిక పరిస్థితి, అవగాహన లోపం వల్ల ప్రాథమిక విద్యను కూడా అందించలేకపోతున్నారు.సాంఘిక ఆర్థిక స్థితిగతులు (కుటుంబ పరిమాణం, నిరుద్యోగిత మొదలైనవి.)

బాలకార్మిక వ్యవస్థ వల్ల కలిగే దుష్ఫలితాలపై అవగాహనా లోపం ప్రధానంగా చెప్పవచ్చు.

ప్రస్తుత విద్యావిధానంపై పేద తల్లిదండ్రులకు విశ్వాసలోపం. బాల కార్మిక వ్యవస్థపై సమాజంలో తీవ్రమైన అవగాహన, వ్యతిరేకత లేకపోవడం. పిల్లలను పనిలో పెట్టుకోవడాన్ని సమాజం వ్యతిరేకించిన నాడే ఈ పరిస్థితి నుంచి బయటపడగలం. పేద కార్మికుల చిన్నారుల ముఖాలలో వెలుగులను చూడగలం.

**డా. చిటికెన కిరణ్ కుమార్**
**రాజన్న సిరిసిల్ల.,**
**9490841284**

# ప్రభుత్వ పథకాల అమలులో అలసత్వం ప్రదర్శించరాదు

## జిల్లా కలెక్టర్ షేక్ యాష్మీన్ బాషా






జగిత్యాల జూన్ 11 (ప్రజామంటలు):
ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్ల సహకరించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాష్మీన్ బాషా అన్నారు. మార్చి త్రైమాసిక సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు రుణ సదుపాయం తక్షణమే అందించాలని ఆదేశించారు. జిల్లాలోని బ్యాంకు రుణ లక్ష్యాలు మార్చి 31 నాటికి సంబంధించిన పలు అంశాలపై కలెక్టర్ శుక్రవారం సంబంధిత బ్యాంకు అధికారులు మరియు సంబంధిత ఏజెన్సీ సంస్థలతో డిసిసి మరియు డీఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో చర్చించిన అంశాల పట్ల బ్యాంకర్లు అధికారులు తీసుకున్న చర్యలను సమీక్షించారు. జిల్లాలో మార్చి త్రైమాసికంలో వ్యవసాయ రుణాలకు సంబంధించి 3206 కోట్లు, వ్యవసాయ టర్మ్ రుణాలు 862 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. అలాగే వీధి వ్యాపారులకు సంబంధించి మూడవ విడతలో 1064 మందికి రుణాలు మంజూరు చేసామని తెలిపారు. అలాగే సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా రుణాల కింద 439 కోట్లు, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద 308 మందికి మంజూరు చేశామని తెలిపారు. పీఎంఎఫ్ ఎంఈ కింద ఇప్పటికే 240 యూనిట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆశించినంత పురోగతి సాధించని బ్యాంకులతో నిరంతరం సమీక్ష నిర్వహిస్తూ అన్ని రకాల పథకాలు అమలయ్యేలా చూడాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో ఉన్న స్వశక్తి సంఘాలకు 643 కోట్లు, పట్టణ ప్రాంత సంఘాలకు 75 కోట్లు అందించామని తెలిపారు. సరైన తాజా వివరాలు లేకుండా బ్యాంకు అధికారులైనా, ప్రభుత్వ శాఖల అధికారులైనా సమీక్ష సమావేశానికి రావొద్దని సున్నితంగా మందలించారు. జిల్లాలో ప్రైవేటు బ్యాంకులు కొన్ని స్కీం లలో ఆశించిన స్థాయిలో పురోగతి లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే విద్యా రుణాలు విరివిగా అందజేయాలని, అందుకోసం జిల్లా లోని అన్ని కళాశాలల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి అర్హులైన వారికి వీలైనంత త్వరగా రుణ సదుపాయం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ పొన్న వెంకటరెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిజినల్ హెడ్ అరుణ సబిత, నాబార్డ్ డిడిఎం దిలీప్ చంద్ర, ఆర్బీఐ ఎల్.డి.ఓ. సాయితేజ రెడ్డి, డిఆర్డీఓ సంపత్ రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ లక్ష్మీనారాయణ, ఎస్బీఐ రవీంద్ర సింగ్, కేడిసిసిబి డిజీఎం టి.వి. స్వామి, టిజీబి ఆర్ఎం రాజ నరేంద్ర, జిల్లా ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్ తో పాటు వివిధ బ్యాంకుల ఉన్నత అధికారులు, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో మృతి చెందిన కానిస్టేబుల్ ఆంజనేయులు కుటుంబానికి చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ

జగిత్యాల జూన్ 11 (ప్రజామంటలు):
కొడిమ్యాల పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ గుండెపోటుతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు కుటుంబానికి జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కార్పస్ ఫండ్ కింద మంజూరు కాబడిన 50,000 రూపాయల చెక్కును ఆంజనేయులు భార్యకు అందజేయడం జరిగింది. ఆంజనేయులు కుటుంబానికి పోలీస్ శాఖ తరుపున పూర్తి సహకారం అందిస్తూ వారి కుటుంబానికి భరోసా కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సత్యం పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ ఇంటింటి సర్వే ప్రత్యక్షంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల జూన్ 11 (ప్రజామంటలు):
మిషన్ భగీరథ ఇంటింటి సర్వే ద్వారా సేకరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. మంగళవారం రోజున జగిత్యాల గ్రామీణ మండలం చల్ గల్ గ్రామంలో మిషన్ భగీరథ ఇంటింటి సర్వే పనులను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ%ొ%. సర్వే టీమ్ లు ప్రతీ ఇంటికి వెళ్లి మిషన్ భగీరథ కనెక్షన్ ఇచ్చిన ఇంటి యజమాని పేరు, కుటుంబ వివరాలు, ఆధార్ నెంబర్, కులం, ఇంటిలో నివసిస్తున్న వారి జనాభా, నల్లా ఏ విధంగా వస్తున్నది, ఇంటి యజమాని ఫోటో, నల్లా వలన ఏమైనా సమస్యలు ఉన్నాయా వంటి అంశాలను సేకరిస్తుందని తెలిపారు. ఈ వివరాలను ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1169 లాగిన్స్ ద్వారా పంచాయతీ కార్యదర్శులు, వివోలు, సిసి లు, ఫీల్డ్ సహాయకులు గ్రామ, మండల పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో సర్వే చేయడం జరుగుచున్నది తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతంలో 2,21,283 ఇండ్లకు గాను ఇప్పటివరకు 30,787 ఇండ్ల సర్వే పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు.



## గాంధీ ఆసుపత్రికి రూ. 50 లక్షల విలువైన వైద్య పరికరాలు డోనేట్ చేసిన పూర్వ విద్యార్థి, ఎన్ఆర్ఐ వైద్యుడు, అనిరెడ్డి దివేష్ రెడ్డి

సికింద్రాబాద్ జూన్ 11 (ప్రజామంటలు):
గాంధీ ఆసుపత్రికి పూర్వ విద్యార్థి, ఎన్ఆర్ఐ వైద్యుడు అనిరెడ్డి దివేష్ రెడ్డి విలువైన వైద్య పరికరాలను విరాళంగా అందచేశారు. మంగళవారం గాంధీ ఆసుపత్రి గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగంలో జరిగిన కార్యక్రమంలో గాంధీ మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థి, ప్రస్తుతం అమెరికాలో గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ గా పనిచేస్తున్న అనిరెడ్డి దివేష్ రెడ్డి రూ. 50 లక్షల విలువైన వైద్య పరికరాలను ఆసుపత్రికి అందచేశారు. ఈ సందర్భంగా పలువురు ఆయన్ని అభినందించారు. పేషంట్లకు మెరుగైన వైద్య సౌకర్యాలను అందించేందుకు గాను తన వంతు సాయంగా వైద్య పరికరాలను అందచేయడం అభినందనీయమన్నారు. తెలంగాణ డెవలప్ మెంట్ ఫోరం అధ్యక్షుడిగా కూడ దివేష్ రెడ్డి పనిచేస్తున్నారు. కార్యక్రమంలో గ్యాస్ట్రో ఎంట్రాలజీ హెచ్ఓడీ శ్రావన్ కుమార్, డాక్టర్లు, పీజీ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.




## తిరుమలలో కొనసాగుతున్న రద్దీ



తిరుమల,జూన్11(ప్రజామంటలు):
తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. శ్రీవారి దర్శనానికి 18 గంటల సమయం పడుతోందని టిటిడి అధికారులు తెలిపారు. బుధవారం నుంచి పాఠశాలలు ప్రారంభం కానుండటంతో రద్దీ ఒక్కసారిగా పెరిగిందని తెలిపారు. ఉచిత సర్వ దర్శనానికి 31 కంపార్ట్ మెంట్లలో యాత్రికులు ఉన్నారని.. మూడు వందల రూపాయల ప్రత్యేక దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసిన యాత్రికులకు శ్రీవారి దర్శనం మూడు నుంచి నాలుగు గంటల సమయం పడుతుందని తెలిపారు. కాగా నిన్న శ్రీవారి హుండీ ద్వారా రూ.3.70 కోట్ల ఆదాయం వచ్చినట్లు టిటిడి అధికారులు తెలిపారు.



# హొటల్స్ అపరిశుభ్రంగా ఉంటే సీజ్

## మండల ప్రత్యేక అధికారి డా. వెంకటనారాయణ

హనుమకొండ జూన్ 11 (ప్రజామంటలు):
పరకాల మండల ప్రత్యేక అధికారి డాక్టర్ వెంకటనారాయణ మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులుతో కలిసి పరకాల మండల పరిధిలోని కామారెడ్డి పల్లె శివారు లోని లలిత రెస్టారెంట్ లో కిచెన్ స్టోర్ రూమ్, వాష్ ఏరియా పరిసరాలు పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సరుకులు తేదీ దాటిన తర్వాత వాడకూడదని వంటలు చేయడానికి ఒకసారి వాడిన నూనె ను మళ్ళీ వాడకూడదని, రాబోవు వర్షాకాలం దృష్ట్యా హొటల్లో కిచెన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, సూచించారు. ఆకస్మిక తనిఖీల్లో అపరిశుభ్రత అనారోగ్యం కనబడితే హొటల్స్ ని తీసేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సంపాదకీయం

# ప్రభుత్వ బడులకు పూర్వ వైభవం రావాలి!

నేటినుంచి బడగంటలు మోగనున్నాయి. కొత్త ప్రభుత్వాల సమయంలో స్కూల్లు కొత్తగా ప్రారంభం కాబోతున్నాయి. తెలంగాణలో బుధవారం, ఎపిలో గురువారం పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో స్కూళ్లపై శ్రద్ద పెడతారా అని తల్లిదండ్రులు ఆశగా చూస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం తోనే కార్పోరేట్ స్కూల్లకు కల్లెం వేయగలం. తామంతా సర్కార్ బడుల్లోనే చదివామని, స్కూళ్లను ఆధునీ కరిస్తామని, డిఎస్సీతో ఉపాధ్యా పోస్టులను భర్తీ చేస్తామని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన కొంత ఊరటనిచ్చేదిగా ఉంది. అలాగే పాఠశాలల ఆధునీకరణకు 2వేల కోట్లు కేటాయిస్తామని అన్నారు. గతంలో ఎపిలో ఆంగ్ల మాధ్యమం పేరుతో, నాడునేడుతో జగన్ హడావిడి చేసినా..క్షేత్రస్థాయిలో పరిస్థితు ల్లో పెద్దగా మార్పు రాలేదు. ఈ క్రమంలో దశలవారీగా స్కూళ్లను ఆధునీకరించాలి. మౌళిక వసతులు కల్పించాలి. విద్యపై పెట్టుబడి దేశ సంపద అన్న సిఎం రేవంత్ మాటను నిలబెట్టుకుని చిత్తశుద్దితో పని చేయాలి. పాఠశాల విద్యతను ఎంతగా బలోపేతం చేస్తే సమాజం అంతగా బలోపేతం అవుతుంది. మంచి సమాజాం ఏర్పడడానికి పునాది పడుతుంది. విద్యకు ఎన్నివేల కోట్లు ఖర్చుచేసినా..అది భవిష్యత్ పెట్టుబడి గానే చూడాలి. అనవసర పథకాలకు దుబారా చేసేకన్నా విద్య,వైద్యంపై శ్రద్ధ పెట్టి నిధులు కేటయిస్తే మంచిది. ఇలా చేయడం కోసం ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు కృషి చేయాలి. ఆరోగ్యశ్రీ పేరుతో కార్పోరేట్ స్కూళ్లకు తగలెయ్యడం మానకుకోవచ్చు ప్రాథమికి ఆరోగ్య కేంద్రాలను, స్కూళ్లను బలోపేతం చేసేందుకు అడుగులు వేస్తేనే మంచిది. దీంతో కార్పోరేట్ స్కూళ్ల దోపిడీ నుంచి తల్లిదండ్రులు బయటపడగలరు. కార్పోరేట్ స్కూళ్లు ముక్కుపిండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నా నియంత్రణ లేకుండా పోయింది. ఏ అధికారి కూడా వారివైపు కన్నెత్తి చూడడం లేదు. లక్షల్లో ఫీజులు వసూళ్లు చేస్తున్నా..అడపాదడపా తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నా ప్రభుత్వాలు కిమ్మనకుండా ఉన్నాయి. 12నుంచి స్కూళ్లు ప్రారంభం కాబోతున్నాయి. ప్రైవేట్ స్కూళ్లను పలుచోట్ల ఇప్పటికే ప్రారంభించారు. ఫీజులను ముందే వసూలు చేసుకుంటున్నారు. కొన్ని స్కూళ్లు ఫీజులను వసూలు చేశాక మెల్లగా నెలాఖరు వరకు ఆన్‌లైన్ క్లాసులంటే విద్యార్థుల తల్లిదండ్రుకు చెప్పారు. బడిబాట పేరుతో ఆర్భాటాలు చేస్తున్న ప్రభుత్వాలు ప్రైవేట్ స్కూళ్ల పై నియంత్రణ కోల్పోయాయి. బడిబాటను మొక్కుబడిగా గాకుండా పక్కాగా నిర్వహించి, పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించేలా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలి. ప్రైవేట్ యాజమాన్యాలు ఇచ్చే ఆమ్యామ్యాలే వారికి ముఖ్యం కనుక అధికారులు కార్పోరేట్లపై ఈగ వాలకుండా చూసుకుంటున్నారు. నిజానికి వారు చట్టం పరిధిలో ఉన్నారా అన్న అనుమానాలు కూడా కలగమానదు. ఇక సర్కార్ బళ్లల్లో ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు ఏటా ఉండనే ఉంటున్నాయి. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం ప్రభుత్వాలు నడుంబిగించాలి. కేంద్రం కూడా విద్యారంగానికి ఉదారంగా కేటాయింపులు పెంచాలి. కెజి టూ పిజి అన్న ప్రతిపాదన కోల్డ్ స్టోరేజీకి వెళ్లింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇంగ్లీష్ మాధ్యమం పేరుతో హడావిడి చేస్తున్నా...బోధనోపాధ్యాయుల నియామకం జరగడం లేదు. అలాగే పుస్తకాల ముద్రణ ఇంకా ఓ కొలిక్కి రాలేదు. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. తెలంగాణలో గత కెసిఆర్ ప్రభుత్వ నిర్వాకం వల్ల వేలాది స్కూళ్లు మూతపడ్డాయి. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యా యులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. వారికి కరెంట్ అంటే ఏమిటో తెలియదు. విద్య,వైద్యం వారి దరికి చేరడం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు సబ్జెక్టు టీచర్లు లేరు. కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ది లేకపోవడంగానే చూడాలి. ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవుతోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. ఇకపోతే ఇంగ్లీషు మాధ్యమంతో ముందుకు పోదామని ప్రభుత్వాలు భావిస్తున్నాయి. తెలుగు మీడియం ఎందుకు వద్దని అడిగితే పేదలకు ఇంగ్లీషు వద్దా అన్న చర్చ సాగింది. నాయకుల పిల్లలు ఇంగ్లీషులో చదువుకుంటుంటే పేదల పిల్లలు చదువు కోకూడదా? అన్న మౌలిక ప్రశ్నలు వచ్చాయి. డబ్బున్న వాళ్ళు లక్షల రూపాయలు పోసి ఇంగ్లీషు లో చదువుకోగా, పేదలకు ప్రభుత్వం ఉచితంగా ఇంగ్లీషు చదువు చెప్పడం తప్పా? అని వేస్తున్న ప్రశ్నలకు సమాధానం రావడం లేదు. అయితే అందుకు అనుగుణంగా బోధనా సిబ్బందిని, మౌళిక వసతులను కల్పి స్తే ఎవరూ కాదనరు. అలాగని తెలుగును నిర్లక్ష్యం చేయరాదు. ఇంగ్లీషు మాధ్యమం పెట్టడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయొద్దనే అడుగుతున్నారు. అయితే ఇంగ్లీష్ మీడియం ప్రకటించడానికి ముందు ఆ మేరకు స్కూళ్లను, తయారు చేసి టీచర్లను నియమించాల్సి ఉంది. ప్రకటనలు బాగున్నా ఆచరణలో పక్కా ప్రణాళిక ఉండాలి. మాధ్యమం గొడవ పక్కన పెట్టి పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట లేకుండా చేయాలి. అప్పుడు తెలుగా, ఇంగ్లీషా అన్న తర్కం చేయవచ్చు. మాతృభాష ద్వారానే జాతి సంస్కృతి, సాంప్రదాయాలు నిలబడతాయని అందరి అభిప్రాయం. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. భాషా శాస్త్రవేత్తలు, సంఘాలు, రాజకీయ పార్టీలతో సంప్రదించాలి, చర్చించాలి. మన దేశంలో అన్ని రాష్ట్రాలు వారి భాషా మాధ్యమంలో విద్యను కొనసాగిస్తు న్నాయి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంగ్లీషు నేర్చుకోవడం లో తప్పులేదు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్, హిందీ భాషలు నేర్పితే సరిపోతుంది. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయోద్యమంగా సాగాలి. ముందు ప్రైవేట్ స్కూళ్లపై అజమాయిషీ చేయాలి. డబ్బులు గుంజే విధానాన్ని అరికట్టాలి. వారు చట్టానికి లోబడి ఉండేలా చూడాలి. అంతేగాని వారిని పట్టించుకోకుండా..వసూళ్లు చేసుకునేలా ప్రోత్సహించడం అరాచకం తప్ప మరోటికాదు. ఫీజుల నియంత్రణపై వేసిన కమిటీలు ఇచ్చిన సూచనలు బుట్టదాఖలు చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. ప్రభుత్వాలు ప్రజల పక్షాన ఆలోచించేలా తప్ప యాజమాన్యాల పక్షాన కాదని గుర్తించాలి. సర్కార్ బడులను నిజగానే బలోపేతం చేసి, బోధానా సిబ్బందిని నియమించి, మౌళిక వసతులు కల్పిస్తే ప్రజలు తప్పకుండా సర్కార్ బడులనే ఆశ్రయిస్తారు.

## నాలుగోవాడు..



అమరావతి నగర శివార్లలో ముగ్గురు సోమరి పోతులైన అన్నతమ్ములు ఉండేవారు.వారు ఏపని చేయకుండా గుడిలో ఇచ్చే ప్రసాదం తోపాటు ఎవరన్న ఏదైనా పెడితే తిని నిద్ర పోతుండేవారు. వారిలో పెద్ద వాని పేరు రామయ్య,రెండోవాని పేరు సోమయ్య,మూడవ వాని పేరు భీమయ్య.

ఒక రోజు అన్నదమ్ములు ముగ్గురు వీధిలో వెళు తుంటే నేలపై రూపాయి బిళ్ళ కనిపించింది.అది చూసిన పెద్దవాడు, రెండొవాడిని ఆరూపాయి తీయమన్నాడు, రెండోవాడు మూడవ వాడికి చెప్పాడు, తను విని వినట్లే మౌనంగా ఉండి పోయాడు మూడవవాడు.

అలా వీధిలోని రూపాయి వద్ద ఎండలో అన్నదమ్ములు నిలబడి పోయారు.కొంత సేపటికి తలపై బుట్టలో జామ పండ్లు అమ్ముకునే వ్యక్తి వారి వద్దకు వచ్చాడు.

" అయ్యా రూపాయికి ఎన్ని పండ్లు" అన్నాడు పెద్దవాడు." మూడు "అన్నాడు ఆ జామ పండ్ల వ్యక్తి." సరే పండ్లు నా చేతికి ఇచ్చి నేలపై ఉన్న ఆ రూపాయి తీసుకో " అన్నాడు పెద్దవాడు. పండ్ల బుట్ట తలపై నుండి దించడానికి సహాయం చేయమన్నాడు పండ్ల వ్యక్తి. అది మా పనికాదు అన్నారు అన్నదమ్ములు.దారిన పోతున్న మరో వ్యక్తి సహాయంతో పండ్ల బుట్ట దింపుకుని, నేల పై ఉన్న రూపాయిని తీసుకుని, వీళ్ళ చేష్టలకు వళ్ళుమండిన ఆపండ్ల వ్యక్తి, మూడు జామ పండ్లు నేలపై ఉంచి " నాకు రూపాయి నేలపై దొరికింది కనుక నేను పండ్లుకూడా అక్కడే పెట్టాను తీసుకొండి" అని తన దారిన తాను వెళ్ళి పోయాడు.

రోడ్డు పైన ఉన్న జామపండ్లను నువ్వు తీయమంటే నువ్వుతీయి అని సోమరి అన్నదమ్ములు ఒకరికి ఒకరు చెప్పుకోసాగారు. ఇదంతా చెట్టు ఉన్న రెండు కోతులు గమనించి మెరుపు వేగంతో వచ్చి ఆ పండ్లు తీసుకు వెళ్ళాయి.

జరిగిన సంఘటనకు, నువ్వే కారణం అని అన్నదమ్ములు వాదులాడుకుంటూ నడుస్తూ పొరుగు గ్రామం మొదట్లో ఉన్న బావి వద్దకు వెళ్లారు. 'ఒరే రెండోవాడ నీళ్ళుతోడు'అన్నాడు పెద్దవాడు. రెండోవాడు మూడోవానికి చెప్పాడు మూడవవాడు 'మనకెందుకు కష్టం ఎవరైనా నీళ్ళకోసం వచ్చివాళ్ళు నీళ్లు తోడి పోస్తారు'అన్నాడు.అలా కొంత సమయం గడచింది.

సమీపంలో గుడి గంటలు వినిపించాయి.ఆకలి వేయడంతో అన్నతమ్ములు గుడి వద్దకు పరుగులు తీసారు. అక్కడ పూజారి గుడి మూయబోతూ ఒకరికి మాత్రమే సరిపడా ప్రసాదం ఇచ్చి వెళ్ళిపోయాడు. ఆ ప్రసాదం నాకే కావాలి అని అన్నదమ్ములు వాదులాడుకోసాగారు.అందరిలో చిన్నవాడైన భీమయ్య ' అన్నలు అక్కడ ఉన్న వేపచెట్టు కొమ్మకి ప్రసాదం వేల్లాడతీద్దాం

ముగ్గురం ఆచెట్టుకింద నిద్ర పోదాం మనలో ఎవరికి మంచి కలవస్తె వారే ఈ ప్రసాదం తినాలి 'అన్నాడు. అందుకు సమ్మతించిన అందరు చచెట్టుకింద నిద్ర పోయేముందు అదే చెట్టుకొమ్మకు ప్రసాదం వేళ్ళాడదీసారు. కొంతసమయం తరువాత అన్నదమ్ములకు మెలకువ వచ్చింది, తమ తలభాగాన ఒవ్యక్తి చేతి కర్రతో కూర్చుని ఉన్నాడు. 'అయ్య తమరు ఎవరు? మాకు ఎందుకు కావలి కాస్తున్నారు " అన్నాడు పెద్దవాడైన రామయ్య. "అయ్యా నాపేరు కామయ్య బాటసారిని. నిన్నటినుండి ఆహారం లభించలేదు, తమరు తిని మిగిలిన ఆహారం చెట్టుకొమ్మకు వేళ్ళదీసి మీరు హాయిగా నిద్రపోతున్నారు. మిరు తినగా మిగిలిన ఆహారం ఆచెట్టుకొమ్మకు వేళ్ళాడుతూ కనిపించింది. నేను తిన్నాను. ఒకరి ఆహారం ఉచితంగా తినకూడదుకనుక తమకు కావలి కాస్తున్నా అన్నాడు. అన్నదమ్ములు ముగ్గురూ నోరు వెళ్ళపెట్టారు.

వారి కథవిన్న కామయ్య తన పండ్లతోటలో పనికల్పించి ఆదుకున్నాడు.

బెల్లంకొండ నాగేశ్వరరావు.
చెన్నయ్ .988442989




## కవిత్వం

### సత్యమేవ జయతే

జగత్ విఖ్యాతమై వెలుగులీనిన
సంస్కృతికి
ఏమి దుర్గతి
జన ప్రఖ్యాతమై వెలిగి చెలిగిన
సత్కృతికి
ఏది హారతి
రసపట్టు రహిత కనికట్టు
ఎన్నాళ్ళు
విప్పిచెప్పక కప్పిపుచ్చేది
మున్నాళ్ళు
పల్లవించిన నయవంచన
ప్రవహించిన నయా వంచన
సత్యం అసత్యమని
తేలిపోయింది
అబద్ధాలగోడ మీద అద్దాలమేడ

కూలిపోయింది
టాటా లు కాలేని ఓటేసిన
వాటాదారులు
విజయబాటా నడవని వాటేసిన
వినియోగదారులు
నిజాయతీ లోపించిన అంగడి
కొలువులో
విజాయతీ వ్యాపించిన గొంగడి
వలువలో
కృత్రిమ ఫలాల నిరీక్ష
కృత్రిమ లాభాల ఆపేక్ష
అవనతించిన అవని ధరలు
విహంగాలై విస్తరిస్తే
ధరణి సంతతి మందసాలకు
మరోసారి నమస్తే
గురుజాడ అడుగుజాడల
చేరిపేసిన మానవుడా
గిడుగు పిడుగు గీతాలను
చెరవేసిన దానవుడా
ప్రజాప్రయోజన పరిరక్షణలో
యెక్కడ ఓ నాయకుడా
అవసరార్థ కృత్యమేవ మృగ్యతే
అనాదిగా సత్యమేవ జయతే

(నేటి రాజకీయం దృష్టిలో)
కోటం చంద్రశేఖర్
9492043348

# "విశ్వ మానవుడు సి.నా.రె"

### జూన్ 12... జ్ఞాన పీఠ అవార్డు గ్రహీత సినారె వర్ధంతి



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494



సి.నా.రె అనే మూడక్షరాలు తెలుగు, ఉర్దూ, సంస్కృతం మూడు భాషల సంగమం. సాహిత్య లోకం, సినీ లోకం, అధ్యాపక లోకం అనే మూడు లోకాల మిశ్రమం.

డా. సి. నారాయణరెడ్డి అవిభక్త కరీంనగర్ జిల్లా, వేములవాడ మండలం, హనుమాజిపేట గ్రామంలో కర్షక కుటుంబంలో (గురుపూర్ణిమ)నాడు 29.7.1931 నాడు జన్మించారు. తల్లి బుచ్చమ్మ, తండ్రి మల్లారెడ్డి. నారాయణరెడ్డి ఇంటిపేరు సింగిరెడ్డి. దేవుని మొక్కు వల్ల కొడుకు పుట్టాడని, సత్య నారాయణరెడ్డి అని పేరు పెట్టుకున్నారు. అయితే సిరిసిల్ల మాధ్యమిక పాఠశాలలో కొడుకును చేర్పించే సమయాన 'సి.నారాయణరెడ్డి' %-% అని నమోదు చేయించడం చేత, అదే పేరు స్థిరపడింది. హనుమాజి పేటలో ఆనాడు ప్రభుత్వ పాఠశాల లేనందువల్ల, వ్యక్తిగతంగా ఒక ఉపాధ్యాయుడు నడిపిన వీధి బడిలో ఆయన చదువుకు శ్రీకారం చుట్టి, ప్రాథమిక పాఠశాల విద్యను పూర్తి చేశారు. తరువాత సిరిసిల్లలో ఉర్దూ మాధ్యమంలో తెలుగును ఒక ఐచ్ఛిక విషయంగా గ్రహించి, మాధ్యమిక స్థాయి విద్యను అభ్యసించారు. 1948లో కరీంనగర్ లోని ప్రభుత్వోన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేశారు. సినారెలో సహజంగా సృజనాత్మకశక్తి, లయాత్మకత, చిన్ననాటి నుండే ఉన్నాయి. చిన్నప్పటినుండి మట్టిలో పుట్టిన జానపదగీతాలను ఆలపించే వారు. హరికథలు, బుర్రకథలంటే చెవి కోసుకునే వారు. హరికథా కథనాన్ని ఆశువుగా, సంగీతాత్మకంగా అనుకరించే వారు. వేములవాడ వాస్తవ్యులు చౌటి నరసయ్య హరికథా గానం ఆయనకు ఛందస్సు పట్ల మక్కువ, అభిరుచి కలగడానికి ప్రేరకమైంది. ఆరేడు తరగతుల నుండే కవితలు వ్రాయడం మొదలు పెట్టారు. ఛందస్సంటే తెలియని దశ అది. ఏడవ తరగతిలో సీస పద్యమని తెలియని దశలో "ఒకనాడు ఒక నక్క ఒక అడవిలో పొట్ట కోసర మెటో పోవుచుండె' అనే పంక్తితో ప్రారంభించి పద్యం వ్రాస్తే %-% అది సీసపద్యమని తెలిసి ఛందస్సుకు సంబంధించిన కొన్ని మెలకువలను తెలిపారు దూపాటి వేంకట రమణాచార్యులు. తొమ్మిదవ తరగతి చదువుతున్నప్పుడు వ్రాసిన%-%"మారుటెన్నడో విషంపు గుండెలీ జగాన మారుటెన్నడో"

అనేది సినారె తొలి గేయం. పదవ తరగతిలో ఉన్నప్పుడు %-%"వెన్నవంటి మనసున్నవానికి, అన్నమేమొ కరువాయె
ఉన్నవాని కింతన్న వీడుదా
మన్న గుండె లేదాయె"

వంటి పాటలు రాశారు. కరీంనగర్ విద్యార్థి మహాసభలో %-%విజయంబు సాధించినావా %-% విద్యార్థి, నీ వీర భావాలు నింగి వ్యాపించగాబీ నీ వైరి చిత్తాల నేల కంపించగా" వంటి గేయాలు రచించి పాడారు. ఉన్నత పాఠశాల విద్యాభ్యాస కాలంలోనే, నైజాం రాష్ట్రానికి స్వాతంత్ర్యం రావాలని జరిపిన విద్యార్థుల సత్యాగ్రహంలో పాల్గొన్నారు. హైదరాబాదు ఛాదర్ఘాట్ కళాశాలలో ఉర్దూ మాధ్యమంలో ఇంటర్ మీడియట్ (1948%-%49) ముగించారు. ఇంటర్ చదువుతున్న సమయంలో జువ్వాడి గౌతమరావు సంపాదకత్వంలో వెలువడే 'జనశక్తి' పత్రికలో ఆయన కవిత తొలిసారిగా ప్రచురితమైంది. ప్రహ్లాద చరిత్ర, సీతాపహరణం అనే పద్య నాటికలను వ్రాశారు. 'భలే శిష్యులు' వంటి సాంఘిక నాటికలను రచించారు, ప్రదర్శించి, నటులుగా తామూ పాత్రధారణ చేశారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఉర్దూ మాధ్యమం లోనే 'బి.ఏ.' (1952) చదివారు. బి.ఏ. ద్వితీయ సంవత్సరంలో ఉన్నప్పుడు, ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల సాహితీ సంచిక %-% 'శోభ'కు సంపాదకత్వం నిర్వహించారు. 1954లో ఎం.ఏ. పట్టా పొందారు. ఎం.ఏ. విద్యార్థిగా 'సినీ కవి' అనే నాటికను వ్రాసి, 'మకరంద మూర్తి' అనే పాత్రను ధరించి, దర్శకత్వం వహించి, ఉత్తమ బహుమతిని అందుకున్నారు. 'ఆచార్య కె. గోపాలకృష్ణారావు, ఆచార్య పల్లా దుర్గయ్య, ఆచార్య దివాకర్ల వేంకటావధాని తదితరులు ఆయన గురువులు. ఎం.ఏ. పూర్తి చేసి, 1954%-%55లో కొంతకాలం, సికింద్రాబాద్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పార్ట్ టైం లెక్చరరుగా పనిచేసి, అదే కాలేజీలో 1955లో ఆంధ్రోపన్యాసకులుగా ఉద్యోగం ఆరంభించారు. 1958%-%59లో నిజాం కళాశాలలో ఉపన్యాసకులుగా పనిచేస్తునే 1957 నుండి 1962వరకు, దేవులపల్లి కృష్ణశాస్త్రి సూచనను అనుసరించి, ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం పర్యవేక్షణలో %-% 'ఆధునికాంధ్ర కవిత్వము %-% సంప్రదాయములు, ప్రయోగములు' అనే విషయంపై పరిశోధన సాగించి, 1962లో పిహెచ్.డి. పట్టాను పొందారు. 1963లో ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖలో 'రీడర్' అయ్యారు. 1976లో ఆచార్యులై, 1981 వరకు బోధన సాగించారు. నారాయణరెడ్డి భార్య సుశీల కాగా, నలుగురు కూతుళ్ళకు %-% గంగ, యమున, సరస్వతి, కృష్ణవేణి అని పేర్లు పెట్టు కున్నారు. ఆయన 50వ జన్మ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అధికార భాషా సంఘాధ్యక్ష పదవిని అందించింది. ఆ జన్మదినోత్సవ సన్మాన సభలో నారాయణరెడ్డి %-%"ఎవరికి ఈ సన్మానం, ఎందుకు ఈ సన్మానం, చెట్టంతటి పేరొందిన చిగురుకు ఈ సన్మానం" అని ప్రారంభించి..."పేరేమో సింగిరెడ్డి నారాయణరెడ్డి కాని, కులం కీళ్ళు విరిచే నాకలానికీ సన్మానం" అంటూ ఒక గేయ కవిత చదవగాబీ సభంతా హర్ష ధ్వానాలతో మారుమ్రోగింది. అధికార భాషా సంఘం అధ్యక్షులుగా 4%-9-%1981 నుండి 7%-8-%1985 వరకు, సార్వత్రిక విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులుగా, తర్వాత దేశంలో ప్రథమ సార్వత్రిక విశ్వ విద్యాలయమైన ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులుగా నియమితులై, 8.8.1985 నుండి 20.6.1989 వరకు, విధులను నిర్వహించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఉపాధ్యక్ష పదవిని 21.6.1989 నుండి 4.11.1992 వరకు నిర్వహించారు. విశ్వ విద్యాలయంలో ప్రథమ స్నాతకోత్సవం తెలుగులో నిర్వహింప బడిన సందర్భంలో, అప్పటి ఛాన్స్ లర్, ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పాల్గొనగా, ఉప రాష్ట్రపతి డా. శంకర్ దయాళ్ శర్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు. 7.7.1991నాడు జరిగిన రెండవ స్నాతకోత్సవంలో, నాటి ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. 1990 మార్చి 10, 11, 12 తేదీలలో బెంగుళూరులో 'మూడవ అఖిల భారత తెలుగు మహాసభలు' నిర్వహింప బడ్డాయి. అంతేకాక, మారిషస్ లో 1990 డిసెంబర్ లో "మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు"నిర్వహించింది ఈ తెలుగు విశ్వవిద్యాలయమే. సినారె

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హోదాలో భాషా సాంస్కృతిక సలహాదారుగా, సాంస్కృతిక మండలి అధ్యక్షులుగా, ఆ తరువాత 1997 జులై నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షులుగా పని చేశారు. ఆ సమయం లోనే భారత రాష్ట్రపతి రాజ్యసభ సభ్యునిగా నామనిర్దేశం చేయగా, 27.8.1997 నుండి 26.8.2003 వరకు కొనసాగారు. దక్షిణ భారతం నుండి రాజ్యసభ సభ్యులుగా నియమింప బడిన ప్రథమకవి ఆయనే కావడం విశేషం. నవ్వని పువ్వు" (1953) మొదలుకొని, %-% 'అలలెత్తే అడుగులు' (2013), నింగికెగిరే చెట్లు (2014) వరకు 18 ప్రక్రియలలో సుమారు 90 గ్రంథాలు రచించారు. మాకందా'లను అందించడంలో, వచన కవిత్వంలో వైవిధ్యాన్ని ప్రదర్శించడంలో 'ప్ర'పంచ పదులను నిర్మించడంలో %-% తెలుగు గజళ్ళకు మానవీయ దృక్పథాన్ని అనుసంధించడంలో, ప్రతీకాత్మకంగా వచన కవితలో 'ఇతిహాస కావ్యాన్ని'%-%'విశ్వంభర'ను నిర్మించడంలో, 'మట్టీ %-% మనిషీ %-% ఆకాశం' వంటి వచన కవితా 'కావ్యేతి హాసాన్ని' సంవిధాన సంపన్నంగా సృజించడంలో, 'పాటలో ఏముంది నా మాటలో ఏముంది' వంటి స్వీయ చలన చిత్ర గీతికా వ్యాఖ్యా రచనలో, ఋతు వర్ణనలను జీవితానికి సమన్వయిస్తూ 'ఋతుచక్రం' వంటి కావ్య రచనలో, గేయ కావ్యాలకు పద్య కావ్య ప్రౌఢిని, ప్రామాణికతనూ సంతరించడంలో, శతశతాధిక నూతన పదబంధ కల్పనంలో మహాకవి సినారె ప్రయోగశీలం ప్రస్ఫుట మవుతుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపన్యాసకులుగా ఉంటూనే, 1962లో ఎన్టీ రామారావు ఆహ్వానంపై చలనచిత్ర రంగంలో ప్రవేశించారు. తొలి సినీ గీతం %-% "నన్ను దోచుకొందువటే". 'గులేబకావళి కథ' చిత్రంలోని పాటలన్నీ ఆయన వ్రాసినవే. ఆనాటి 'గులేబకావళి కథ' చిత్రం నుండి ఇటీవలి 'అరుంధతి', 'మేస్త్రీ' సినిమాల వరకు, మూడున్నర వేలకు పైగా సినిమా పాటలు రచించి, చలన చిత్ర జగత్తులో తమ ప్రత్యేక స్థానాన్ని భద్రపరచు కున్నారు. 'ఏకవీర', 'అక్బర్ సలీమ్ అనార్కలీ' అనే రెండు చిత్రాలకు సంభాషణలు కూడా రచించారు. తెలుగువారే కాక శంకర్ జైకిషన్, సి. రామచంద్ర, ఓ.పి. నయ్యర్, రవీంద్ర జైన్, ఉషా ఖన్నా, బప్పీ లహరి %-% వంటి ప్రముఖ హిందీ సంగీత దర్శకులు 50 మందికి పైగా కలిసి పనిచేశారు. ఘంటసాల గళం నుండి సినారె గీతాలధికంగా జాలు వారాయి. మూగజీవులు, శభాష్ పాపన్న, మొగుడా పెళ్ళామా, తూర్పు పడమర చిత్రాలలో కావ్య సంబంధమైన పాత్రలలో ఆయన కనిపించారు. నారాయణ రెడ్డి, హైదరాబాద్ లోని కేర్ ఆస్పత్రి లో చికిత్స పొందుతూ 2017, జూన్ 12 సోమవారం రోజున ఉదయం ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

# కౌశిక్ రెడ్డి ఒక బ్లాక్ మెయిల్ స్టార్

## బూడిదతో రాజకీయం చేసే కౌశిక్ రెడ్డిని చూసి జనాలు నవ్వుకుంటున్నారు

జమ్మికుంట జూన్ 11 (ప్రజామంటలు):

గత రెండు రోజులుగా హుజురాబాద్ లో ఫ్లై అష్ పై ఆరోపణలు చేస్తున్న కౌశిక్ రెడ్డిని చూసి సొంత పార్టీ నేతలు,హుజురాబాద్ ప్రజలు నవ్వుకుంటున్నారని, ఎమ్మెల్యే పదవే తన ప్రవర్తన పట్ల సిగ్గు పడుతుందనీ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... కౌశిక్ రెడ్డి తీరు చూసి హుజురాబాద్ ప్రజలు సిగ్గుతో తలదించుకుంటున్నారని ఫ్లైయాష్ పై ఆరోపణలు చేస్తున్న కౌశిక్ రెడ్డికి ఆ ప్రాజెక్టు వ్యయం 40 కోట్లు అయితే దాన్ని 100 కోట్లుగా చిత్రీకరుస్తున్నాడని కనీస అవగాహన లేని వ్యక్తి కౌశిక్ రెడ్డి అని ధ్వజమెత్తారు. కేంద్ర సంస్థ అయిన ఎన్టీపీసీ ద్వారా ఫ్లై అష్ వస్తుందనే విషయం కూడా తెలియని ఎంఎల్ఏ అని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు దానికి అనుమతి ఇచ్చిన తర్వాతనే వేస్టే మెటీరియల్ సరఫరా చేస్తారని రాష్ట్ర ప్రభుత్వానికి దానికి సంబంధం లేదని అది తెలుసుకోవాలని అన్నారు. కౌశిక్ రెడ్డికి మొన్నటి ఎంపీ ఎలక్షన్ లో మూడో స్థానానికి పడిపోగానే మతి స్థిమితం కోల్పోయాడని అందుకే ఇలాంటి చిల్లర అరోపణలు చేస్తున్నాడని అన్నారు. స్వయంగా లారీల సంస్థ ఓనర్ లు వీడియోలు పెట్టీ మా పొట్ట కొట్టకండి. రోజువారీ మాకు వచ్చే కనీస ఆదాయాన్ని దెబ్బ తీయకండి అని భాదతో చెప్తున్నా అంతేకాకుండా ఫ్లైయాష్ కి వే బిల్ ఉండదనే, కనీస అవగాహన పరిజ్ఞానం లేని మాటలు మాట్లాడుతున్నాడని అన్నారు. కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ఎంఎల్ఏ నా ఆర్టీఐ ఉద్యోగి ఆ?. గ్రానైట్, ఇసుక బండ్లు చెక్ చేసుకునే ఉద్యోగం చేసుకుంటే మంచిదని గత ప్రభుత్వం ఉన్నప్పుడు డబ్బులు తీసుకొని అదే అలవాటులో అందరినీ బెదిరించి డబ్బులు వసూలు చేయాలని చూస్తున్నాడనీ దాంట్లో భాగంగానే ఇలా చేస్తున్నాడని అన్నారు. ఆరోపణలు చేసే కౌశిక్ రెడ్డికి మొత్తంలారీ వెయిట్ 70 టన్నులు ఉంటుంది.అలాంటిది 100 టన్నులు అని అవగాహన లేని మాటలు మాట్లాడుతున్నాడనీ, ఫ్లై ఆష్ స్కాం అనే ఎమ్మెల్యే కి దానికి సంభందించిన ఆధారాలు ఎక్కడ ఉన్నాయో వాటి ఆధారాలు చూపెట్టలని కోరారు.రోజుకు ఎన్ని లక్షలు వస్తున్నాయో అనే ఆధారాలు ఉన్నాయా, ఎన్ఫోర్స్మెంట్ టీం నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. మీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, హుజురాబాద్ ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఓవర్ లోడ్ వాటి మీద ఒక్క కేసు కూడా కాలేదు. అంటే మీరు ఆప్పుడు అధికారులను బెదిరించి డబ్బులు తీసుకున్నారని అర్థం అవుతుందని అన్నారు.మా ప్రభుత్వం వచ్చిన 5 నెలల్లోనే 54 కేసులు నమోదయ్యాయనీ,ఇధి ఓపెన్ సవాల్ అని అన్నారు. ఎమ్మెల్యే ఆరోపించిన లారీల మీద ఇదివరకే కేసులు అయ్యాయని తెలుసుకోవాలనీ హెచ్చరించారు. ముఖ్యమంత్రి, మంత్రుల మీద అనవసరపు అరోపణలు చేస్తే ఊరుకునేది లేదని, చర్చకు సిద్ధమా అని అడిగే కౌశిక్ రెడ్డికి నీ స్థాయికి మంత్రి ఎందుకనీ నేను సిద్ధమని నువ్వు సిద్ధమా అని ప్రశ్నించారు. నిరాధారమైన వాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదనీ హుజురాబాద్ లో తిరగనివ్వమని హెచ్చరించారు.రోడ్ మీద వెళ్లే లారీలను చూపి స్కాం అంటే అవుతదా అని అన్నారు. 285 కిలోమీటర్ల మేర రవాణా చేసే ఫ్లై ఆష్ కి ఎన్టీపీసీ నుండి బయటికి వచ్చిన వాటికి రిసిప్ట్ ఇస్తారనీ ఇది తెలుసుకోవాలని సూచించారు.గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఇసుక అరాచకాలు చేసినట్టు మేము చేయమని,సెంటిమెంట్ డైలాగులు కొట్టి ఎమ్మెల్యేగా గెలిచిన నీవు ఐరన్ లెగ్ అని అన్నారు.లారీ అసోసిషన్ దగ్గర డబ్బులు అడిగిన మాట నిజం కాదా?సోషల్ మీడియాలో అనవసరపు రాద్ధం చేస్తున్నారో వారి పట్ల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.గతంలో అధికారులను బెదిరించి అధికారుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేసావు,ఇసుక,హాస్పిటల్ దగ్గర డబ్బులు తీసుకున్నావ్. సొంత పార్టీ నేతలను కూడా బ్లాక్మెయిల్ చేసావ్. మా పార్టీ నేతలు నీకు బ్లాక్ మెయిల్ స్టార్ గా నామకరణం చేశారు. ఇకనైనా పద్ధతి మార్చుకోవని లేకపోతే హుజురాబాద్ లో తీవ్ర పరిణామాలు ఏర్పడుతాయని అన్నారు. మీడియా సమావేశంలో సొల్లు బాబు, కొల్లిపాక శంకర్, సందమల్ల బాబు, వేముల పుష్పలత, లావణ్య, కాజీపేట శ్రీనివాస్, తిరుపతి, కొల్లూరి కిరణ్, సదయ్య, పొన్నగంటి మల్లయ్య, రమేష్, సాయిని రవి, రాజేశ్వరరావు, రాధ, సుశీల, మహేశ్వరి, లక్ష్మి, కరిమ, తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



### సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ రైట్స్ కౌన్సిల్ మండల అధ్యక్షురాలుగా లోకిని స్వరూప, ఉపాధ్యక్షురాలుగా అంబాల స్వరూప నియమకం



ఎల్కతుర్తి జూన్ 11 (ప్రజామంటలు):

సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ రైట్స్ కౌన్సిల్ వుమెన్ సెల్ ఎల్కతుర్తి మండల అధ్యక్షురాలుగా లోకిని స్వరూప, ఉపాధ్యక్షురాలుగా అంబాల స్వరూప లను నియమించినట్లు ఆ సంస్థ జాతీయ అధ్యక్షుడు వెన్నెరి గోపీనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక ఉద్యమాలలో చురుగ్గా పాల్గొంటున్న లోకిని స్వరూప, అంబాలా స్వరూపలను నియమించడం ద్వారా ఈ ప్రాంతంలో సివిల్ రైట్స్ తో పాటు, హ్యూమన్ రైట్స్ ను పరిరక్షిస్తారని ఈ నియమకం చేపట్టినట్లు ఆయన తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ.... తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు జాతీయ అధ్యక్షులకు, రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

### జిల్లా కలెక్టర్ యాస్మిన్ పాషా ను సన్మానించిన డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం

జగిత్యాల జూన్ 11 ( ప్రజామంటలు):



జిల్లా కలెక్టర్, లోక్ సభ ఎన్నికల అధికారి ఎన్నికల అధికారి యాస్మిన్ పాషా ని తెలంగాణ కళాశాల కమిషనరేట్ హైదరాబాద్ వారి తరపున ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్, సెక్టార్ ఆఫీసర్లు, అధ్యాపకులు సన్మానించారు. లోక్ సభ ఎన్నికలను దిగ్విజయంగా నిర్వహించినందుకు, కొలువాయిలో 100 శాతం ఓటింగ్ నమోదు చేసినందుకు అభినందనలతో కలెక్టర్ ను సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్స్, సెక్టార్ ఆఫీసర్స్, ఆధ్యాపకులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదాలు జరగకుండా బోర్డును ఏర్పాటు చేసిన ప్రమోద్ రెడ్డి

వేలేరు జూన్ 11 (ప్రజామంటలు):




వేలేరు మండల కేంద్రంలో డబల్ రోడ్డు వేశారు కానీ సెంటర్ లో డివైడర్ కట్టి వదిలిపెట్టిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ప్రయాణికులకు ప్రమాదాలు జరుగుతున్న జిల్లా అధికారులు పట్టించుకుంటలేరని తన సొంత ఖర్చులతో బోర్డు ఏర్పాటు చేసిన ప్రమోద్ రెడ్డి కి మండల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

### ధర్మారంలో ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు

జమ్మికుంట జూన్ 11 (ప్రజామంటలు):



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధి లోని ధర్మారం గ్రామ%శీ% లోని గౌడకులస్తుల ఆరాధ్యదైవమైన శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి వార్షిక బోనాల ఉత్సవాలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా మహిళలంతా బోనాలను నెత్తిన పెట్టుకుని గ్రామశివారు లోని ఎల్లమ్మగుడికి చేరుకుని తల్లికి బోనాలను ఓడీబియ్యాన్ని సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పైడిపెల్లి ఆనందంగౌడ్, కౌన్సిలర్ బొంగోని వీరన్న గౌడ్, అయోధ్య గౌడ్, బుర్ర సంపత్ గౌడ్, పైడిపెల్లి అయోధ్య గౌడ్, బొంగోని శ్రీనివాస్ గౌడ్, గుర్రపు తిరుపతి గౌడ్, మండ ఎల్లా గౌడ్, పైడిపెల్లి మల్లిఖార్జున్ గౌడ్, పొన్నం వెంకటరమణ గౌడ్, పైడిపెల్లి పెద్ద భీమయ్య గౌడ్, బొంగోని సదానందం గౌడ్, పైడిపెల్లి తిరుపతి గౌడ్, గట్టు సదయ్య గౌడ్, పంజాల రాజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీలో వైద్య పరీక్షలు చేయించుకున్న ఎంపీ బలరాం నాయక్

### వైద్య సౌకర్యాలు బాగున్నాయని కితాబు



సికింద్రాబాద్ జూన్ 11 (ప్రజామంటలు):

గాంధీ ఆసుపత్రిలో వైద్య సౌకర్యాలు బాగున్నాయని, పేద, మధ్య తరగతి ప్రజలకు చక్కటి వైద్యం చేస్తున్న డాక్టర్లు అభినందనీయులని మహబూబాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరామ్ నాయక్ అన్నారు. మంగళవారం ఆయన గాంధీ ఆసుపత్రిని సందర్శించి సూపరింటెండెంట్ డా. రాజారావు, గ్యాస్ట్రో ఎంట్రాలజీ హెచ్ఓడీ శ్రావణ్ కుమార్ తో భేటీ అయ్యారు. ఆసుపత్రిలో వైద్య సౌకర్యలు, తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి అభివృద్ధికి ఎంపీ నిధుల కేటాయింపుకు కృషి చేస్తానని హామినిచ్చారు. త్వరలో తమ తోటి ఎంపీలను కూడ గాంధీకి తీసుకువస్తానన్నారు. ఈసందర్భంగా ఎంపీ బలరామ్ నాయక్ పలు వైద్య పరీక్షలను చేయించుకున్నారు. ఒక ఎంపీ స్వయంగా గాంధీ ఆసుపత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవడం పేషంట్లలో ఆత్మ విశ్వాసం పెంచుతుందని సూపరింటెండెంట్ రాజారావు పేర్కొన్నారు.



ఈ అమ్మాయిది కేవలం 7 సంవత్సరాల వయసు. గురువాయూరు కేరళ. రెండవ సంవత్సరం ప్రైమరీ విద్యార్థిని. వయోలీనం పై ఈ చిన్న పాప వర్ణింప అలవికాని నైపుణ్యం ప్రదర్శిస్తొంది.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు లాటరీ పద్ధతిలో జరిగిన విద్యార్థులు ఎంపిక



జగిత్యాల జూన్ 11 (ప్రజామంటలు):

బెస్ట్ ఆవైలేబుల్ స్కూల్స్ (రెసిడెన్షియల్ నాన్ రెసిడెన్షియల్) నందు 1 వ తరగతి మరియు 5వ తరగతిలలో ప్రవేశము కొరకు లాటరి పద్ధతి ద్వారా విద్యార్థుల ఎంపిక. 2024-25 సంవత్సరమునకు జగిత్యాల జిల్లా నందు గల బెస్ట్ ఆవైలేబుల్ స్కూల్స్ (రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియేల్) స్కూల్లల్లో ప్రవేశము కొరకు సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయము జగిత్యాల నందు జిల్లా కలెక్టర్ జగిత్యాల ఆదేశానుసారం లాటరీ పద్ధతి ద్వారా పి. రాంబాబు, అడీషనల్ కలెక్టర్ (రెవెన్యూ) జగిత్యాల అధ్యక్షతన, కె. రాజ్ కుమార్, జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి "మరియు జిల్లా కొఆర్డినేటర్ (తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్స్) స్కూల్స్) మేడిపల్లి మరియు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రుల ఈ క్రింద చూపిన తరగతుల వారిగా విద్యార్థులను ఎంపిక చేయడం జరిగినది.

1) 1వ, తరగతి (నాన్ రెసిడెన్షియల్) లో ప్రవేశము కొరకు (119) దరఖాస్థులు రాగా, సరైన ధృవపత్రాలు సమర్పించని కారణంగా (18) ధరఖాస్తులను తిరస్కరించడం జరిగింది. కేటాయించిన (75) సీట్ల ప్రకారము, బాలికల 33 శాతంనకు గాను (25) మంది బాలికలకు మరియు జనరల్ కేటగరలో (50) మంది విద్యార్థులను మొత్తం (75) మంది విద్యార్థులను లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయడము జరిగినది మరియు (10) మంది విద్యార్తులను ఎయిటింగ్ లిస్టు గా ఎంపిక చేయడము జరిగినది. 2) 5వ, తరగతి ( రెసిడెన్షియల్) లో ప్రవేశము కొరకు (125) దరఖాస్తులు రాగా, సరైన ధృవపత్రాలు సమర్పించని కారణంగా (02) ధరఖాస్తులను తిరస్కరించడం జరిగింది. కేటాయించిన (76) సీట్ల ప్రకారము, బాలికల 33 శాతం నకు గాను (25) మంది బాలికలకు మరియు జనరల్ కేటగిరిలో (51) మంది విద్యార్థులను మొత్తం (76) మంది విద్యార్థులను లాటరి పద్దతి ద్వారా ఎంపిక చేయడము జరిగినది. మరియు (10) మంది విద్యార్థులను వెయిటింగ్ లిస్టు గా ఎంపిక చేసినట్లు తెలిపారు.

### గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసేవారిపై కఠిన చర్యలు

### కలెక్టర్ పి. ప్రావీణ్య

హనుమకొండ జూన్ 11 (ప్రజామంటలు):

కలెక్టరేట్ లో జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్రోపియట్ అథారిటీ కమిటీ మంగళవారం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పి. ప్రావీణ్య, ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి బి.వి. నిర్మలా గీతాంబ తో కలసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లా లోని ప్రతి స్కానింగ్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేసి ఫోటోలు కూడా తీయాలని, సంబంధిత అనుమతులు, ఫారం లు తప్పనిసరిగా చెక్ చేయాలని, అనుమానం ఉన్న స్కానింగ్ సెంటర్ల ను గుర్తించి వాటిపై రహస్య ఆపరేషన్లు నిర్వహించి లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యుక్త వయసులో ఉన్న యువత కు గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం గురించి అవగాహన కల్పించాలన్నారు. యుక్త వయసులో వచ్చే మార్పులపై అన్ని కళాశాలల్లో యువతకు అవగాహన కల్పించాలని సూచించారు. భ్రూణ హత్యలను నివారించి, జిల్లాలో బాలికల నిష్పత్తి పెరిగేటట్లు చూడాలని కోరారు. ఈ సమావేశంలో డిసిపి రవి, డెప్యూటీ డిఎంహెచ్ఓ ప్రకాష్, ప్రాజెక్ట్ అధికారి పద్మశ్రీ, మాస్ మీడియా అధికారి అనిల్ , ఏసీపీ కిరణ్ కుమార్, ఇన్స్పెక్టర్ బాబురావు, అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు పరుశురాం తదితరులు పాల్గొన్నారు.



### పదోన్నతులు, బదిలీలు పారదర్శకత్వంతో జరిపించాలి పిటిఆర్టియు



హనుమకొండ జూన్ 11 (ప్రజామంటలు):

హనుమకొండ జిల్లా విద్యాధికారి డా. అబ్దుల్ హై ని మంగళవారం పిటిఆర్టియు టిఎస్ హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మందల తిరుపతి రెడ్డి, పలిత శ్రీహరి, జిల్లా అసోసియేటెడ్ అధ్యక్షులు రొండ్ల భాను ప్రసాద్ రెడ్డి లు కలిసి వినతిపత్రం సమర్పించారు. చాలా సంవత్సరాల తర్వాత జరుగుతున్నటువంటి పదోన్నతులు బదిలీలు కాబట్టి ఏ ఒక్క ఉపాధ్యాయుడు కూడా నష్టపోకుండా పూర్తి పారదర్శకంగా జరగాలని, డీ.ఎస్.ఈ. మార్గదర్శకాల ప్రకారం సీనియార్టీ జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి పొరపాటు జరగకుండా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి కోరారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మండల శాఖ అధ్యక్షులు దేవిరెడ్డి మాలకొండా రెడ్డి, అయినవోలు మండల శాఖ అధ్యక్షులు గుర్రం రాజు, మధుకర్ రెడ్డి, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# చంద్రబాబును చూడాలని కాన్వాయ్ వెంట పరుగులు

### తీసిన మదనపల్లి కి చెందిన నందిని

### కాన్వాయ్ ఆపి ఆమెతో మాట్లాడిన చంద్రబాబు

**విజయవాడ జూన్ 11 (ప్రజామంటలు):**
విజయవాడ లో కూటమి ఎమ్మెల్యేల సమావేశానికి వచ్చిన చంద్రబాబు నాయుడుని చూసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున రోడ్ల మీదకు రాగా కూటమి సమావేశం అనంతరం ఉండవల్లి ప్రయాణమైన చంద్రబాబును చూసేందుకు మదనపల్లికి చెందిన ఓ మహిళ కాన్వాయ్ వెంట పరుగులు పెట్టింది. ఆ మహిళను కారు లోంచి చూసిన చంద్రబాబు వెంటనే కాన్వాయ్ ను ఆపి....ఆ మహిళను దగ్గరకు పిలిచి మాట్లాడారు. తనది మదనపల్లి అని తన పేరు నందిని అని చెప్పిన ఆ మహిళ చంద్రబాబుపై అభిమానంతో చూడడానికి వచ్చాను అని చెప్పింది. తనను చూసి ఎమోషనల్ అయి ఆ మహిళతో చంద్రబాబు మాట్లాడారు. సెక్యూరిటీని వారించి ఆమె వివరాలు తెలుసుకున్నారు. మా కష్టం ఫలించి....మా కోరిక మేరకు మీరు సిఎం అయ్యారు సార్....ఒక్కసారి మీ కాళ్లు మొక్కుతాను అంటూ ఆ మహిళ అనగా... చంద్రబాబు సున్నితంగా వారించారు. ఆమెను ఆప్యాయంగా పలకరించి ఆమెతో ఫోటో దిగారు. తనకు జ్వరం ఉన్నా చూడాలని వచ్చాను అని నందిని చెప్పగా ముందు ఆసుపత్రికి వెళ్లు అంటూ సూచించారు. ఆమె ఎక్కడ ఉంటారో



తెలుసుకుని అవసరమైన వైద్యం సాయం చేయాలని పార్టీ నేతలకు చంద్రబాబు నాయుడు సూచించారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఉప వైద్యాధికారి

**గొల్లపల్లి జూన్ 11 (ప్రజామంటలు):**
గొల్లపెల్లి మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ %చీ%.శ్రీనివాస్ అన్నారు. గొల్లపల్లి మండల ప్రాథమిక కేంద్రాన్ని ఆయన మంగళవారం సందర్శించి మహిళ ఆరోగ్య కార్యక్రమాన్ని పరిశీలించారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న



పరిస్థితుల్లో ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య సిబ్బంది జాగ్రత్త వహించాలని సూచించారు. గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటించాలని అన్నారు. వర్షకాలంలో వచ్చే డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, నీళ్ళ విరేచనాలు, టైఫాయిడ్ జ్వరం వంటి వాటికి సరిపడ మందులు నిల్వ ఉంచుకోవాలని అన్నారు. ఆరోగ్య కేంద్రంలో వివిధ రికార్డులను పరిశీలించి స్టాక్ వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ నరేష్, సిహెచ్ఓ గట్టు శ్రీధర్, సూపర్వైజర్లు రమేష్, నరేందర్, ద్వారక, శారద, ఫార్మసిస్ట్ లత, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిల్లర రాజకీయాలు మానుకో...

### పాడి కౌశిక్ రెడ్డి

**ఎల్కతుర్తి జూన్ 11 (ప్రజామంటలు):**
హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో జరిగినటువంటి ధర్నా కార్యక్రమంలో.. కదం తొక్కిన మహిళ లోకం అవినీతి మచ్చ లేనటువంటి రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసి రాజకీయంగా చిన్నపిల్లల మనస్తత్వంగా ఏదో చేద్దామని మనిషిపై నిందలు మోపి మచ్చ తెచ్చే కార్యక్రమానికి సిద్ధపడుతున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దమ్ముంటే నిజానిజాలతో పాటుగా ఆధారాలతో చూపించాలి తప్ప మనిషి మీద నిందలు వేసే కార్యక్రమాన్ని చేపడితే మాత్రము తీవ్ర పరిణామాలు ఎదుర్కొల్సి వస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి డిమాండ్ చేశారు.. పాడి కౌశిక్ రెడ్డి గత ఎన్నికలలో ఓడిపోతామని భ్రమతో భార్యను తన పిల్లలను బహిరంగంగా గెలిపించకపోతే చనిపోతామని బ్లాక్మెయిల్ రాజకీయాలు చేసినటువంటి పాడి కౌశిక్ రెడ్డి అవినీతి లేనటువంటి మంత్రిపై అనుచితిగా వ్యాఖ్యలు చేసినట్టుగా కాదని.. దమ్ముంటే ఆధారాలతో చూపెట్టాలని చిన్నపిల్లల మనస్తత్వంగా ప్రవర్తించినట్లయితే తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి తో పాటుగా మాజీ అధ్యక్షులు సుకినే సంతాజి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ ముప్పు మహేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హింగే శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబాల శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శనిగరపు వెంకటేష్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అంబాల స్వామి, ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్, శనగరపు సాహూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక సేవారంగంలో డాక్టరేట్ పొందిన ఉపాధ్యాయురాలు డా. సదాలక్ష్మి

### ఉత్తమ సేవలకు దక్కిన గౌరవం అభినందించిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల జూన్ 11 (ప్రజామంటలు):**
జగిత్యాల జిల్లా మల్యాల మండలం రామన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న అనంతల సదాలక్ష్మి (తాటికొండ లక్ష్మీ నాగయ్య) కు డాక్టరేట్ లభించడం పట్ల జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష , జిల్లా విద్యాధికారి బి జగన్ మోహన రెడ్డి అభినందనలు తెలిపారు.సామాజిక సేవా రంగాలలో



అనేక ఏళ్లుగా నిస్వార్ధంగా ఆమె అందిస్తున్న సేవలకు గాను ఢిల్లీలోని హోటల్ సరోవర్ లో ఈనెల 8వ తేదీన వాషింగ్టన్ డిజిటల్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఎల్లో ఎచీవర్స్ కార్యక్రమంలో భాగంగా యూనివర్సిటీ ప్రముఖుల చేతుల మీదుగా సదాలక్ష్మికి డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా పిఆర్టియు టీఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాల్ల అమర్నాథ్ రెడ్డి, బోయినపల్లి ఆనందరావులు ఈ విషయాన్ని కలెక్టర్ డీఈఓలకు వివరించారు. సదాలక్ష్మి సేవలను ప్రశంసిస్తూ జిల్లా కలెక్టర్ షేక్ జాస్మిన్ భాష జిల్లా విద్యాధికారి బి జగన్మోహన్ రెడ్డి లు అభినందనలు తెలిపారు. ముమ్మందు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ మేరకు సదాలక్ష్మి మాట్లాడుతూ.... డాక్టరేట్ తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. అందరి ఆశీస్సులతో కుటుంబ సభ్యుల సహకారంతో మరిన్ని సేవలు అందించేందుకు సిద్ధమవుతానన్నారు. తనకు అభినందనలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను ఆయన నివాసంలో కలిసి అంబారిపేట్ రోడ్డులో లింగం పేట్ లో గల పెద్దమ్మ తల్లి బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేసిన జగిత్యాల పట్టణ ముదిరాజ్ యువజన సంఘం సభ్యులు.

# సాయి ఆంజనేయస్వామి 12వ వార్షికోత్సవం

**గొల్లపల్లి జూన్ 11 (ప్రజామంటలు):**
గొల్లపల్లి మండలము చెందోలిలో సాయి ఆంజనేయస్వామి ఆలయ 12వ వార్షికోత్సవం సందర్భంగా పూజారి నరహరి శర్మ, వారి బృందము ఆధ్వర్యంలో గణపతి పూజ, హోమము తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానము నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య



అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు లక్ష్మణ్ కుమార్ కార్యక్రమానికి విచ్చేసినారు. ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి స్వామివారి శేష వస్త్రం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ కటారి చంద్రశేఖర రావు, చందోలి మాజీ సింగల్ విండో చైర్మన్ కటారి కవిత చంద్రశేఖర రావు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, గొల్లపల్లి మండల కాంగ్రెస్ నాయకులు రమేష్ రెడ్డి, వివిధ హోదాలో ఉన్న గ్రామ ప్రముఖులు మామిడాల లింగయ్య, జక్కు లక్షిరాజం, సత్తయ్య, ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష ఫలితాలపై కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**జగిత్యాల జూన్ 11 (ప్రజామంటలు):**
ఎన్ఎస్యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బలుమూరి వెంకట్ ఆదేశం మేరకు జగిత్యాల ఎన్ఎస్యుఐ పట్టణ అధ్యక్షుడు చెట్టే భార్గవ్ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను జగిత్యాల పట్టణ ఎన్ఎస్యుఐ నాయకులు మరియు యువజన కాంగ్రెస్ నాయకులు దగ్నం చేయడం జరిగింది. 2024 నీట్ పరీక్ష



ఫలితాలలో అవకతవకలు జరిగాయని ప్రస్తుత ఫలితాలను రద్దుచేసి తిరిగి నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు నీట్ పరీక్షల అవకతవకలు జరిగిన విషయం కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్న కేంద్ర ప్రభుత్వం బిజెపి నాయకులకు చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. 720 మార్కులకు గాను 720 మార్కులు సాధించినట్టుగా అదేవిధంగా జూన్ 14వ తేదీకి ప్రకటించవలసిన ఫలితాలను ఆగ మేఘాల పైన జూన్ 4వ తారీఖున ప్రకటించడం ఫలితాలలో మైనస్ మార్కులు ఉన్నప్పటికీ 718, 719 మార్కులు రావడం ఆశ్చర్యం కలిగించిందని ఒకే పరీక్ష కేంద్రం నుండి 6 మందికి ఒకటో ర్యాంకు రావడం మరియు 67 మందికి ఒకటో ర్యాంకు రావడం ఇదే తొలిసారి ఇలా ఫలితాలు రావడం అనుమానాలతో కూడుకున్నదని నేటి ఫలితాలను రద్దుచేసి తిరిగి పరీక్ష నిర్వహించాలని ఎన్ఎస్యుఐ నాయకులు అరుణ్, మనోహర్, అరుణ్, కిషోర్, రిషి, తరుణ్, కుమార్, అక్బర్, మహేష్, అజయ్, రాహుల్, అఫ్రిది, అరవింద్, రాహుల్, ప్రణయ్, కళ్యాణ్, ఫహాద్, రవితేజ యువజన కాంగ్రెస్ నాయకులు పట్టణ అధ్యక్షులు భీరం రాజేష్, నాగేంద్ర, సావాన్, అర్బాబ్, అతహుళ్ళ, కొంద్ర రాజేష్, అద్నాన్ డిమాండ్ చేసారు.

# పట్టణంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ ను కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి


**జగిత్యాల జూన్ 11 (ప్రజామంటలు):**
జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేసిన మాదిగ యువజన సేవా సంఘం సభ్యులు. జగిత్యాల పట్టణంలో బెస్ట్ అవేలబుల్ స్కూల్ ను కేటాయించక పోవడం, జగిత్యాల నుండి 15 కిమి దూరం లో ఉన్న స్కూల్ లను కేటాయించడం వల్ల ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఇబ్బందిగా ఉంటుంది అని, జగిత్యాల పట్టణం లో బెస్ట్ అవేలబుల్ స్కూల్ లను కేటాయించడం వల్ల ఉపయోగంగా ఉంటుంది అని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఇట్టి విషయాన్ని జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారికి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని, జిల్లా పరిషత్ స్థాయి సంఘం సమావేశం లో సైతం చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాననీ ఎమ్మెల్యే డా. సంజయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ యువజన సేవా సంఘం 11వ వార్డు అధ్యక్షుడు బొల్లారపు మహేష్, చిర రెడ్డి, కేజీ రామ్, వేల్పుల లక్ష్మణ్, సంకురి సతీష్, రాగుంట్ల రాజేష్, నక్క శంకర్, ఎలగుర్తి సతీష్, బొల్లారపు దివాకర్ తదితరులు పాల్గొన్నారు.



# పోచమ్మవాడలో మూడు ఇండ్లలో చోరీ

**జగిత్యాల జూన్ 11 (ప్రజామంటలు):**
జగిత్యాల పట్టణం లోని పోచమ్మవాడలో మూడు ఇండ్లలో చోరీ జరిగింది. దొంగలు రూ. 70 వేల నగదు, 3 తులాల బంగారం ఎత్తుకెళ్లినట్లు సమాచారం. దొంగలు తాళం వేసిన ఇండ్లను మాత్రమే టార్గెట్ గా పెట్టుకున్నారు. ఓ ఇంటి యజమాని కుటుంబం దాబాపై పడుకోవడంతో ఆ ఇంట్లో చోరీ జరిగింది. కావున పట్టణ ప్రజలు జాగ్రత్తగా ఉండాలి.





# ఆన్లైన్ ద్వారా పెరుగుతున్న విద్యుత్ బిల్లుల చెల్లింపు : ఎస్.ఈ. సత్యనారాయణ

**జగిత్యాల జూన్ 11 (ప్రజామంటలు):**
నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ జగిత్యాల సర్కిల్ పరిధిలో ఆన్ లైన్ ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపు రోజురోజుకు గణనీయంగా పెరుగుతుందని సూపెరింటెండింగ్ ఇంజనీర్ జగిత్యాల తెలిపారు. సాంకేతికతంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో అందుకు తగ్గట్టుగా వివిధ మాధ్యమాల ద్వారా ఆన్ లైన్ చెల్లింపులు సులభతరం చేసింది టీజీఎన్పీడీసీఎల్. ఇందులో భాగంగా మే నెలలో 43722 గృహ వినియోగదారులు ఆన్ లైన్ ద్వారా 4.43 కోట్ల రూపాయలు మొత్తాన్ని చెల్లించారన్నారు . ప్రతి నెల ఆన్ లైన్ ద్వారా చెల్లింపులు 20 % పెరుగుతుందని అన్నారు. టిజిఎన్పీడీసీఎల్ మొబైల్ యాప్, వెబ్ సైట్: www.tgnpdcl.com, గూగుల్ పే, ఫోన్ పే, పే టియం ద్వారా మీ నెల వారి విద్యుత్ బిల్లులు చెల్లింపు చేయవచ్చు అని గంటల తరబడి లైన్ లో నిలబడి విద్యుత్ బిల్లులు చెల్లించే దాని కంటే కేవలం రెండు నిమిషాల వ్యవధిలో మీ సర్వీస్ యు.ఎస్.సి. నెంబర్ ను నమోదు చేసి చిటికెలో మీ బిల్లులు చెల్లింపు చేసుకోవచ్చు అన్నారు. విద్యుత్ బిల్లుల కేంద్రాలకు వెళ్లకుండా కేవలం మీ ఆండ్రాయిడ్ ఫోన్ తో మీ విద్యుత్ బిల్లులు పైన తెలిపిన వివిధ యాప్ ల ద్వారా చెల్లించవచ్చు అని తెలిపారు . తద్వారా చెల్లింపు సులభతరం అవుతుంది, కట్టిన డబ్బుల పూర్వ వివరాలు కూడా తెలుసుకోవచ్చు , రసీదు కూడా పొందటం జరుగుతుందని అన్నారు. ఇప్పుడు కొత్తగా బిల్లు పైనే క్యూ ఆర్ కోడ్ ను ముద్రించడం జరుగుతుందని మొదట ప్రయోగాత్మకంగా (పైలట్ ప్రాజెక్ట్) గా వరంగల్ సర్కిల్ కేంద్రం లో మట్టెవాడ ఈఆర్ఓ పరిధిలో ప్రారంభించడం జరిగిందని, త్వరలో జగిత్యాల సర్కిల్ లో కూడా ప్రారంభిస్తామని అన్నారు. మీకు అందించే బిల్లు పైనే క్యూ ఆర్ ముద్రించడం జరుగుతుందని ఆ క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేయడం ద్వారా మీ బిల్లు తాలూకు సంబంధించిన వివరాలు, చెల్లించ వలసిన మొత్తం కనపడుతుందని తద్వారా వినియోగదారులు అట్టి మొత్తాన్ని చెల్లించవచ్చు అని అన్నారు. జనగాం సర్కిల్ టౌన్ 2 సెక్షన్ పరిధిలో పూర్ణిమ కాలనిలోని వినియోగదారులకు (సెల్ఫ్ రీడింగ్) వారి కరెంట్ బిల్లులు వారే ఫోన్ లో తీసుకునే విధంగా ఆవగాహన కల్పించి వినియోగదారుల ఆదరణ పొందుతున్నారని, 100 శాతం సెల్ఫ్ రీడింగ్ కు వినియోగదారులే తీసుకుంటూ , అదే విధంగా బిల్లులు కూడా చెల్లిస్తున్నారని , వినియోగదారులకు కూడా 100 శాతం సెల్ఫ్ రీడింగ్ పై ఆవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. భవిషత్తు మొత్తం డిజిటల్ పెమెంట్స్ ద్వారానే అన్ని కార్యకలాపాలు సాగుతుంటాయని అన్నారు. వినియోగదారులు తమ నెలవారీ విద్యుత్ బిల్లులను ఆన్ లైన్ ద్వారా చెల్లించగలరని జి. సత్యనారాయణ, ఎస్ఈ జగిత్యాల ఒక ప్రకటనలో కోరారు.



# తెలుసుకుంటే.. ఆస్తి మీ వెంటే!

రిజిస్ట్రేషన్.. ఈ పదం మీద ఉన్న నమ్మకం అంత ఇంతా కాదు. స్టాంపు కాగితాల మీద రాసిన దస్తావేజును రిజిష్టరు చేస్తే చాలు, ఇక ఆస్తి మీద సర్వ హక్కులూ వచ్చినట్టు భావిస్తారు.

దీనికి ఉన్న విలువ అలాంటిది. ప్రభుత్వానికి కూడా కాసుల వర్షం కురిపించే శక్తి దీనిది. నిజంగానే దీనికి తిరుగు లేదా? ఒక్కసారి రిజిస్ట్రేషన్ చేయించుకుంటే దాని గురించి ఆలోచించాల్సిన పని లేదా?

ఆస్తి కొనడం, దాన్ని మన పేరు మీదకి మార్పించుకోవడం. చూడ్డానికి ఇది చాలా తేలికైన వ్యవహారంగానే అనిపిస్తుంది. చిక్కులు వచ్చినప్పుడు కానీ తెలీదు అందులోని లోటుపాట్లు. మీకు రిజిస్టర్ అయిన స్థలం మళ్లీ వేరొకరికి రిజిస్ట్రేషన్ జరగవచ్చు లేదా కబ్జా కావచ్చు. ఏమాత్రం సంబంధం లేని వ్యక్తులు దావా వేయవచ్చు. అప్పుడు వ్యవస్థను నిందించి లాభం లేదు. ఇలాంటి ఇబ్బందులు రాకుండా మనం తగిన జాగ్రత్తలు తీసుకున్నామా అని ఆలోచించాలి. కొనాలని నిర్ణయం తీసుకోగానే స్థలం/ఫ్లాట్ ధర గురించి తప్ప అమ్మే వారి హక్కుల గురించి శ్రద్ధ పెట్టారు చాలా మంది. అధిక ధర పెట్టినంత మాత్రాన మంచి వస్తువు లభిస్తుందని కచ్చితంగా చెప్పలేం. తక్కువ ధరకు మాత్రం మంచి సరుకు రాదని చెప్పవచ్చు. స్థిరాస్తి విషయంలో కూడా అంతే. ఆ ప్రదేశంలో వాస్తవంగా ఉన్న దాని కంటే తక్కువ ధరకే ఇస్తామని ఎవరైనా అంటే కొంచెం అనుమానించాల్సిందే. ఎందుకైనా మంచిది మన జాగ్రత్తలో మనం ఉండాల్సిందే.

**అమ్మే హక్కు ఉందా?**

ఏ ఆస్తి అయినా కొనే ముందు మనం చూడాల్సిన మొట్ట మొదటి విషయం ఏంటంటే అమ్మే వారికి ఉన్న హక్కులు ఏంటని.. అసలు వారికి ఆ ఆస్తి ఎలా వచ్చింది అని. వారసత్వం అయితే.. వారసులు అందరూ సంతకాలు పెడుతున్నారా?మైనర్లుంటే కోర్టు అనుమతి తీసుకున్నారా?తండ్రి లేదా సంరక్షకుడు తన అధికార పరిధిలోనే వ్యవహరిస్తున్నారా? ఇతర హామీలు ఏమైనా ఇస్తారా? అసలు యజమాని నుంచి యాజమాన్య హక్కులు సరిగ్గానే సంక్రమించాయా? రిజిస్టరు దస్తావేజులు సరైనవేనా? అసలు పత్రాలు ఉన్నాయా, ఎక్కడైనా తనఖా పెట్టారా?ఆస్తి ఇంతకు ముందే అమ్మరా? ప్రభుత్వం/ప్రభుత్వ సంస్థల ఆసక్తి ఏమైనా ఉందా? దావా తగాదాలేమైనా ఉన్నాయా? ఇళ్ల స్థలాలకు, నిర్మాణాలకు సరైన అనుమతులు ఉన్నాయా?స్వాధీనంలో ఎవరు ఉన్నారు? ఇలాంటి అనేక విషయాలు వాకబు చేయాల్సిందే. సంబంధింత పత్రాలను ఎలాంటి మొహమాటం లేకుండా అడగండి. వాటిని అనుభవజ్ఞులైన న్యాయవాదులకు చూపించి సలహా పొందండి. ఆపైన పత్రాన్ని సరైన విధంగా రాయించుకోవాలి.

**సమస్యలేం ఉండవా?**

అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. కాబట్టి, ఇక సమస్యలేం రావని కచ్చితంగా ఉండడానికి వీలు లేదు. కాకపోతే ప్రమాద అవకాశాలు తగ్గుతాయి. ముఖ్యమైన విషయం ఏంటంటే మీరివన్నీ చేస్తే చట్టం మీకు అదనపు రక్షణ కల్పిస్తుంది. అంటే..మిమ్మల్ని సొమ్ము చెల్లించి, నిజాయతీగా ఆస్తి పొందిన వ్యక్తిగా పరిగణిస్తుంది. అప్పుడే మీకు కొన్ని ప్రత్యేక హక్కులు వస్తాయి.



**అది ఎప్పుడంటే...?**

మీరు ప్రతిఫలం ఇచ్చి ఆస్తి పొందిన వారు అయి ఉండాలి.

ఆస్తిపై ఇతరులకున్న హక్కులు తెలిసి ఉండకూడదు.

ఈ రెండింటిలో ఏది మీకు వర్తించకపోయినా మీరు సదుద్దేశంతో ఆస్తి కొన్న వారు కాదని అర్థం. తెలిసి ఉండటం అంటే నోటీసు కలిగి ఉండటం అని. చట్టం దీన్ని చాలా స్పష్టంగా, విపులంగా విశదీకరించింది. మనకున్న హక్కుల్ని విస్మరించి ఎవరైనా మన ఆస్తి అమ్మాలని కానీ ఇతరులకు బదిలీ చేయాలనీ ప్రయత్నిస్తే.. కొనేవాళ్లకు నేరుగా గానీ, పత్రికా ముఖంగా గానీ తెలియజేస్తాం. ఒక ఆస్తిని మనం కొనాలనుకున్నా పత్రికా ముఖంగా ప్రకటన ఇస్తాం. ఇవన్నీ మనం సదుద్దేశాన్ని చూపించే చర్యలు. మన హక్కుల్ని చెప్పినా లెక్క చేయకుండా కొన్నాడనుకోండి, మనం చేపట్టే చర్యలకు అతడు బద్ధుడే. అమాయకపు నటన సాధ్యం కాదు. కోర్టు తుది ఉత్తర్వు (డిక్రీ)లకు లోబడే అన్ని లావాదేవీలు ఉంటాయని గమనించాలి.

**వాదిస్తే ఫలితం లేదు**

ఎదురుగా ఉన్నదాన్ని తెలియదని బుకాయిస్తే చట్టం ఒప్పుకోదు. కొన్ని సందర్భాల్లో వాస్తవంగా తెలియకపోయినా తెలియదని వాదించడం సాధ్యం కాదు. అదెలా అంటే...

కావాలని వాకబు చేయకపోవడం

స్థిరాస్తికి సంబంధించిన వివరాలని సేకరించాలి. రిజిస్టరు దస్తావేజుల గురించి రెవిన్యూ రికార్డులు పరిశీలించాలి. అసలు దస్తావేజు ఏమైందో కనుక్కోవాలి. అది మీ బాధ్యత. తెలుసుకోకపోయినా మీకు తెలిసినట్టే చట్టం భావిస్తుంది. మీకు వచ్చిన రిజిస్టరు కవర్ మీరు తీసుకోకుండా తిరిగి పంపించినా, అందులోని విషయాలు మీకు తెలిసినట్టే. తప్పించుకుంటే తప్పే వ్యవహారం కాదు.

**నిర్లక్ష్యం**


మీకు అనుమానం రావాల్సిన సందర్భాల్లో విస్మరించడం. అంటే మీరు చూసిన దస్తావేజుల్లో కోర్టు సీలు ఉందనుకోండి.. అది ఎందుకు వచ్చిందో, ఆ దావా సంగతులేంటో, ఉత్తర్వులు ఏంటో దరిమిలా ఆ హక్కులు ఏంటో తెలుసుకోవాలి. నాకు తెలీదు అంటే కుదరదు.

**రిజిస్టరు దస్తావేజులు**

రిజిస్టరు అయి, ఇండెక్సు పుస్తకాల్లో పొందుపర్చిన అంశాల గురించి ప్రతి వ్యక్తి తెలుసుకున్నట్టే చట్టం భావిస్తుంది. అందుకే రిజిస్ట్రార్ ఆఫీసులో ఇచ్చే మొక్కుబడి పుస్తకాల మీద ఆధార పడొద్దు. ఇండెక్స్ పుస్తకాల్ని పరిశీలించండి.

**స్వాధీనం**

స్వాధీనంలో ఉన్న వ్యక్తి హక్కుల్ని తెలుసుకోవాలి. అలాంటి వ్యక్తులకు యాజమాన్య హక్కుల పురోభావన ఉంటుంది. అందుకే, ఎవరు స్వాధీనంలో ఉన్నా వారి హక్కుల గురించి విచారణ చేయాల్సి ఉంటుంది.



## ఆఖర్లో అమ్మకాలు.. ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు

ముంబయి:
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో ఉదయం లాభాల్లో కదలాడిన సూచీలు..

ఆఖర్లో అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకున్నాయి. ఫైనాన్షియల్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి కారణంగా సూచీలు బలహీనపడ్డాయి. దీంతో ఆరంభ లాభాలు ఆవిరయ్యాయి.

సెన్సెక్స్ ఉదయం 76,680.90 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నా దాదాపు లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 76,860.53 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. ఆఖర్లో అమ్మకాల కారణంగా 33.49 పాయింట్ల నష్టంతో 76,456.59 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం కేవలం 5 పాయింట్లు లాభపడి 23,264.85 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.57 వద్ద ముగిసింది.

సెన్సెక్స్‌లో ఎల్అండ్‌టీ, టాటా మోటార్స్, మారుతీ సుజుకీ, ఎన్టీపీసీ, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు లాభపడగా.. కోటక్ మహీంద్రా బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, రిలయన్స్, ఐటీసీ, సన్‌ఫార్మా షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ 81.43 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2322 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.

## ఓలా ఎలక్ట్రిక్ ఐపీఓకు సెబీ గ్రీన్ సిగ్నల్!

దిల్లీ: ప్రముఖ విద్యుత్ వాహన సంస్థ ఓలా ఎలక్ట్రిక్ మార్కెట్ నుంచి నిధులు సమీకరించేందుకు మార్గం సుగమమైంది.

ప్రతిపాదిత ఐపీఓకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ గ్రీన్ సిగ్నల్ లభించినట్లు తెలిసింది. మొత్తం రూ.7,250 కోట్లను ఐపీఓ ద్వారా ఓలా ఎలక్ట్రిక్ సమీకరించనుంది. సెబీ నుంచి అనుమతి పొందిన తొలి ఈవీ స్టార్టప్ ఇదే కావడం గమనార్హం.

ఐపీఓ కోసం సెబీకి ఓలా ఎలక్ట్రిక్ గతేడాది డిసెంబర్‌లోనే దరఖాస్తు చేసుకోగా.. తాజాగా ఆమోదం లభించింది. ఐపీఓలో భాగంగా ఫ్రెష్ షేర్ల జారీ ద్వారా రూ.5,500 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ 95.19 మిలియన్ షేర్లను విక్రయించనున్నారు. వీటి విలువ రూ.1,750 కోట్లు ఉంటుంది. ఓలా ఎలక్ట్రిక్ వ్యవస్థాపకుడు భవీశ్ అగర్వాల్ 47.3 మిలియన్ షేర్లను, సంస్థ ప్రారంభంలో పెట్టుబడులు పెట్టిన ఆల్ఫావేవ్, ఆల్పైన్, డీఐజీ ఇన్వెస్ట్‌మెంట్, మ్యాట్రిక్స్ 47.89 మిలియన్ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో విక్రయించనున్నారు.

## హెచ్‌ఎండీ బ్రాండ్‌పై ఫీచర్ ఫోన్లు.. యూపీఐ సదుపాయంతో 105, 110 మోడళ్లు




నోకియా బ్రాండ్‌పై ఫోన్లు తయారుచేస్తున్న హెచ్‌ఎండీ సంస్థ తన సొంత బ్రాండ్‌పై రెండు ఫీచర్ ఫోన్లను దేశీయ మార్కెట్లో లాంచ్ చేసింది.హెఎండీ 110, హెచ్‌ఎండీ 105 పేరిట వీటిని తీసుకొచ్చింది. ఈ బ్రాండ్‌పై తీసుకొచ్చిన తొలి ఫోన్లు ఇవే కావడం గమనార్హం. పేరుకే ఫీచర్ ఫోన్‌లైనా వీటిలో కొన్ని మల్టీమీడియా ఫీచర్లు ఇస్తుండడం గమనార్హం. హెచ్‌ఎండీ 110 మోడల్ ధర రూ.1,119గా, 105 మోడల్ ధరను రూ.999గా నిర్ణయించారు. జూన్ 11 నుంచి హెచ్‌ఎండీ.కామ్, ఇ-కామర్స్ సైట్లు, ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్లలో లభిస్తాయని కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. హెచ్‌ఎండీ 110 నలుపు, ఆకుపచ్చ రంగుల్లో లభిస్తుంది. 105 మోడల్ నలుపు, నీలం, గులాబీ రంగులో లభిస్తుంది. ఈ ఫోన్లలో ఫోన్ టాకర్, ఆటోకాల్ రికార్డింగ్, ఎంపీ 3 ప్లేయర్ వంటి ఫీచర్లు ఉన్నాయి. రెండింటిలోనూ వైర్‌లెస్ ఎఫ్‌ఎం సదుపాయం ఉంది. డ్యూయల్ ఎల్‌ఈడీ ఫ్లాష్, ఇన్‌బిల్ట్ యూపీఐ సదుపాయం ఉంది. 110 మోడల్‌లో కెమెరా సెన్సార్ అమర్చారు. అయితే, దానికి సంబంధించిన వివరాలు మాత్రం వెల్లడించలేదు. ఈ ఫోన్లకు ఏడాది పాటు రీప్లేస్‌మెంట్ గ్యారెంటీ ఉంటుందని హెచ్‌ఎండీ వెల్లడించింది. రెండు ఫోన్లలోనూ 1000 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. స్టాండ్ బై మోడ్‌లో ఇవి సుమారు 18 గంటల పాటు పనిచేస్తాయి.

## అలా చేస్తే మా కంపెనీలో యాపిల్ ఉత్పత్తులపై నిషేధం

### ఎలాన్ మస్క్



యాపిల్ పరికరాలకు ఏఐ రూపొందించిన కృత్రిమ మేధను అనుసంధానిస్తే తమ కంపెనీలో వాటిని నిషేధిస్తామని టెస్లా (సీఈఓ) ఎలాన్ మస్క్ పేర్కొన్నారు.

ప్రముఖ అంతర్జాతీయ సంస్థ యాపిల్ తాజాగా 'వరల్డ్‌వైడ్ డెవలపర్స్ కాన్ఫరెన్స్'ను నిర్వహించింది. ఈ వార్షిక సమావేశంలో సంస్థ తమ ఉత్పత్తులకు తీసుకురానున్న అప్‌గ్రేడ్‌లను ఆవిష్కరించింది. ఇందులోభాగంగా 18 సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్‌లో కృత్రిమమేధను జోడిస్తున్నట్లు వెల్లడించింది. యాపిల్ చాట్‌బాట్ పరికరాల్లో చాట్‌జీపీటీ )ని అనుసంధానించడానికి ఓపెన్ ఏఐ తో ఒప్పందం చేసుకుంటామని వెల్లడించింది.

ఎలాన్ మస్క్ దీనిపై స్పందిస్తూ ఐఫోన్ ఓఎస్‌కి ఓపెన్ ఏఐను అనుసంధానిస్తే తన కంపెనీ పరికరాలను ఇకపై అనుమతించబోమని ఎక్స్‌లో పేర్కొన్నారు. ఇటువంటి స్పైవేర్‌ను ఆపేయకపోతే తమ కంపెనీల్లో అన్ని యాపిల్ పరికరాల పైన నిషేధం విధిస్తామని తెలిపారు. సంస్థలో యాపిల్‌కు సంబంధించిన పరికరాలను ఇకపై ఉపయోగించమన్నారు.అనంతరం ఆయన మరో పోస్టులో యాపిల్ సంస్థకు సొంతంగా ఓపెన్ ఏఐని తయారుచేసుకునే సామర్థ్యం లేదని అనుకోవట్లేదన్నారు. సొంత ఏఐతో భద్రత, గోప్యత ఉంటుందన్నారు. అలాకాకుండా డేటాను ఓపెన్ ఏఐ అందజేస్తే భవిష్యత్తులో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. యాపిల్ తన పరికరాల్లో చాట్ జీపీటీని అనుసంధానించడం వల్ల వినియోగదారుల డేటా గోప్యతకు సమస్యలు తలెత్తే అవకాశం ఉందని మస్క్ చేసిన వ్యాఖ్యలపై నెట్టింట్లో చర్చ నెలకొంది. నెటిజన్లు స్పందిస్తూ ఏఐతో అనుసంధానించడం వల్ల యాపిల్ సంస్థ ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితులు నెలకొంటాయన్నారు.

## బ్లింకిట్‌లో జొమాటో రూ.300 కోట్ల పెట్టుబడి




ప్రముఖ ఫుడ్ డెలివరీ కంపెనీ జొమాటో తన క్విక్ కామర్స్ సంస్థ బ్లింకిట్ లో పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది.

ఇప్పటికే స్విగ్గీ, జెప్టో నుంచి పోటీని ఎదుర్కొంటున్న తరుణంలో తన వ్యాపారాన్ని మరింత విస్తరించాలని చూస్తోంది. అందులోభాగంగా రూ.300 కోట్ల పెట్టుబడి పెట్టనుందని కంపెనీ తన ఫైలింగ్‌లో పేర్కొంది.

2022 ఆగస్టులో జొమాటో రూ.4,477 కోట్లకు బ్లింకిట్‌ను కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. అప్పటినుంచి వ్యాపారాన్ని విస్తరించడంలో భాగంగా పెట్టుబడులు పెడుతూ వచ్చింది. ఇప్పటివరకు రూ.2,300 కోట్లు ఇన్వెస్ట్ చేసింది. బ్లింకిట్‌తో పాటు తన అనుబంధ సంస్థ జొమాటో ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌లో రూ.100 కోట్లు పెట్టింది. ఈ సంస్థ లైవ్ ఈవెంట్‌లు, టికెటింగ్‌లను నిర్వహిస్తుంది. స్విగ్గీ తీసుకొచ్చిన ఇన్‌స్టామార్ట్, జెప్టో నుంచి బ్లింకిట్ గట్టి పోటీని ఎదుర్కొంటోంది. ఈ తరుణంలో మరోసారి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం గమనార్హం.ఓవైపు స్విగ్గీ ఐపీఓకు సిద్ధమైంది. ఈ ఐపీఓ ద్వారా రూ.10,414 కోట్ల వరకు సమీకరించాలని భావిస్తోంది. మరోవైపు జెప్టో 300 మిలియన్ డాలర్లు (సుమారు రూ.2,500 కోట్లు) సమీకరించడానికి చర్చలు జరుపుతోంది. 2023 ఆర్థిక సంవత్సరంలో బ్లింకిట్ ఆదాయం రూ.1,064 కోట్లుగా ఉంది. 2024లో ఆ ఆదాయం రూ.2,302 కోట్లకు చేరింది. ప్రస్తుతం నిత్యావసర వస్తువులు డెలివరీ చేస్తున్న సంస్థ.. త్వరలో దుస్తులు, గృహాలంకరణ వస్తువులు, ఎలక్ట్రానిక్స్, స్పోర్ట్స్ వస్తువులు, గృహోపకరణాలను చేర్చాలని చూస్తోంది. ఇప్పటికే ఫుడ్ డెలివరీ విభాగాన్ని బ్లింకిట్ అధిగమించింది.

# NATIONAL International

## 'పీఎం కిసాన్'పై మోదీ సంతకం..

### పేమెంట్ స్టేటస్ ఇలా తెలుసుకోండి..



దిల్లీ: కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్రమోదీ.. పీఎం కిసాన్ నిధుల విడుదల పైనే తొలి నిర్ణయం తీసుకున్నారు.

సోమవారం ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే పీఎం కిసాన్ 17వ వాయిదా చెల్లింపు దస్త్రంపై సంతకం చేశారు. దీనివల్ల 9.3 కోట్ల మంది రైతులకు రూ.20వేల కోట్ల మేర ఆర్థిక ప్రయోజనం కలగనుంది.

పెట్టుబడి సాయం కింద మూడు విడతల్లో రూ.2వేలు చొప్పున ఏటా కేంద్రం ఈ పథకం కింద రూ.6 వేలు అందిస్తోంది. ఇప్పటివరకు రూ.3 లక్షల కోట్లకు పైగా మొత్తాన్ని కేంద్రం రైతుల ఖాతాల్లో జమ చేసింది. 17వ విడతగా కిసాన్ సమ్మాన్ నిధి మొత్తాలు త్వరలో బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయి. ఆన్‌లైన్‌లోనూ ఆ వివరాలు తెలుసుకోవచ్చు.


**పేమెంట్ స్టేటస్ ఇలా..**

పీఎం కిసాన్ (pmkisan.gov.in) వెబ్‌సైట్ ఓపెన్ చేసి.. అందులో బెనిఫిషియరీ స్టేటస్ పేజీపై క్లిక్ చేయాలి. ప్రత్యేకంగా ఓపెన్ అయ్యే పేజీలో ఆధార్ లేదా అకౌంట్ నంబర్ ఎంటర్ చేయాలి. గెట్ డేటా బటన్‌పై క్లిక్ చేయగానే పేమెంట్ వివరాలు కనిపిస్తాయి. ఒకవేళ కేవైసీ చేయకపోతే నిధులు జమ కావు. కాబట్టి ఒకవేళ కేవైసీ పూర్తి చేయకుంటే అదే వెబ్‌సైట్‌లో ఇ-కేవైసీ బటన్‌ను క్లిక్ చేసి ప్రక్రియను పూర్తి చేయాల్సిఉంటుంది.

# వామ్మో జూన్

## మళ్లీ ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల మోత

## ఆందోళనలో తల్లిదండ్రులు



నిజామాబాద్,జూన్11(ప్రజా మంటలు): జూన్ అంటేనే మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఈ నెలలోనే విద్యాసంస్థలు, వ్యవసాయపనులు ప్రారంభమవుతాయి.ఈ నెల 12 నుంచి కొత్తవిద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో పిల్లల చదువుకు పెట్టే ఖర్చులపై తల్లిదండ్రులు బేరీజు వేసుకుంటున్నారు. కొత్తగా అడ్మిషన్ తీసుకునేవారు ప్రైవేటు విద్యాసంస్థలు వసూలు చేస్తున్న అడ్మిషన్, డొనేషన్ ఫీజులు చూసి జంకుతున్నారు. ఇది వరకే చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం తదితర వస్తువుల కొనుగోలుతో తల్లిదండ్రులకు జేబులకు చిల్లు పడనుంది. దీంతో 'వామ్మో జూన్' అంటూ తలపట్టు కుంటు న్నారు. ఒక వైపు తమ పిల్లలను ఏ పాఠశాలలో చేర్పించాలి, ఏయే స్కూల్‌లో ఏ స్థాయి ఫలితాలు వచ్చాయి, తదితర అంశాలపై తల్లిదండ్రులు విశ్లేషించుకుంటున్నారు. జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్లు, కళాశాలల్లో ఫీజులు చుక్కలనంటుతున్నాయి. బుక్స్, యూనిఫాం, పెన్నులు, పెన్సిల్ ఇతరాత్ర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. మరోవైపు వానాకాలం సీజన్ మొదలవ్వడంతో రైతులు పెట్టుబడుల కోసం తిప్పలు పడుతున్నారు. విత్తనాలు, ఇతర ఖర్చులకు డబ్బుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూనే బ్యాంకర్ల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. దీంతో ఈనెల ఎలా గట్టేక్కుతుందా అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పేద, మధ్య తరగతి కుటంబీకుల జేబులకు చిల్లుపడే మాసం వచ్చేసింది. జిల్లావ్యాప్తంగా సుమారు 600 పైగా ప్రైవేట్ పాఠశాలల్లో వాటి విద్యాప్రమాణాలు, ఇతర అంశాలతో కూడిన స్థాయిని బట్టి ఏడాదికి రూ.10 వేల నుంచి మొదలుకొని రూ.లక్షకు పైగా ఫీజులున్నాయి. అందులోనూ ఐఐటీ, ట్యూషన్, సాంస్కృతిక, కరాటే తదితర అంశాలు నేర్పించేందుకు అదనంగా రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు ప్రైవేట్ స్కూళ్లు వసూలు చేస్తున్నాయి. వీటిలో కొన్ని తోకల పేరుతో 1వ తరగతికే రూ.లక్షల్లో వసూలు చేయడం విశేషం. కొన్ని పాఠశాలలైతే నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. అప్పు చేసైనా ప్రైవేట్ స్కూల్ అనేది వేళ్లూనుకోవడంతో దిగువ, మధ్య తరగతి జనం కూడబెట్టుకున్న దానికి మరికొంత అప్పు చేసి పిల్లలను కార్పొరేట్ స్కూళ్లలో చేర్పిస్తున్నారు. ఏటా రైతులకు వానాకాలం సీజన్ భారంగా మారుతోంది. ఈ యాసంగి పంటలు పండినా ధాన్యం డబ్బు చేతికి రాని దైన్య స్థితిలో రైతులు ఉ న్నారు. వ్యవసాయ పనులూ అంతంతే. ఇతరత్రా కూలీ పనులు దొరక్క గ్రామీణుల్ధు ఉపాధి పనుల కు వెళ్లినా కొద్ది రోజులుగా డబ్బులు అందక వారి పరిస్థితి గందరగోళంగా ఉంది. మండుతున్న ఎండల్లో ఉపాధి పనులకు వెళ్తే రూ.200 నుంచి రూ. 250 వరకు దక్కడం లేదు. ఈ పరిస్థితుల్లో ఖరీ ఫ్‌నకు సంబంధించి ఎరువులు, విత్తనాల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకుల్లో సరిపడా రుణాలు లభించక అప్పు చేయక తప్పని పరిస్థితి నెలకొంది. పిల్లల చదువు, వ్యవసాయ ఖర్చులు అంచనా వేయలేని స్థితి ఏర్పడడంతో పేద, మధ్య తరగతి ప్రజల్లో ఆందోళన నెలకొంది.

## ప్రజావాణిలో ప్రజల నుంచి 702 అర్జీలు

### అర్జీలు స్వీకరించిన ప్రజావాణి ఇంచార్జీ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



హైదరాబాద్ జూన్ 11 (ప్రజామంటలు): మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో మంగళవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్, ప్రజావాణి ఇంచార్జ్ డాక్టర్ జీ చిన్నారెడ్డి, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తోపాటు నోడల్ అధికారి దివ్యతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను ప్రజాప్రతినిధులకు, అధికారులకు వివరించారు. గ్రేటర్ హైదరాబాద్ డ్రైవర్ కమ్ ఓనర్ అసోసియేషన్ సభ్యులు ప్రస్తుత ధరలకు అనుగుణంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలల్లో పెరిగినందున ప్యాకేజీ పెంచాలని కోరారు. అన్ని విభాగాలకు సంబంధించి మొత్తం 702 దరఖాస్తులు నమోదయ్యాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 219 దరఖాస్తులు, మున్సిపల్ శాఖకు సంబంధించి 54, హెూం శాఖకు సంబంధించి 52, హౌసింగ్ శాఖకు సంబంధించి 44, పౌరసరఫరాల శాఖకు సంబంధించి 46, ఇతర శాఖలకు సంబంధించి 287 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి ప్రత్యేక అధికారి, మున్సిపల్ శాఖ సంచాలకులు శ్రీమతి దివ్య, ఇతర అధికారులు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు స్వీకరించండంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## బిఆర్ఎస్ హయాంలో ఎంతో సాధించాం దానిని కొనసాగించే ప్రయత్నం చేయాలి :ఎమ్మెల్యే



జగిత్యాల,జూన్11 (ప్రజా మంటలు): దేశంలో 75 ఏళ్లలో ఏ రాష్ట్రం సాధించని విజయాలను తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం సాధించిందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. అస్తిత్వం కోసం 60ఏళ్లు పోరాడిన తెలంగాణ నేల.. ఇప్పుడు అభివృద్ధిలో శిఖరాగ్రానికి చేరిందన్నారు. తొమ్మిదిన్నరేదేళ్ల స్వల్ప కాలంలోనే ఆర్థిక వృద్ధి, తలసరి ఆదాయం పెరుగుదల, విద్యుత్ సరఫరా, తాగు, సాగునీటి సదుపాయం కల్పన, ప్రజాసంక్షేమం, పారిశ్రామిక, ఐటీ రంగాల ప్రగతిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. కఠినమైన, పటిష్టమైన ఆర్థిక క్రమశిక్షణతో ఆదాయ వనరులను పెంచుకుంటూ 2014 నుంచి 2023 వరకు దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో జలవిప్లవం, హరిత విప్లవం, క్షీర విప్లవం, నీలి విప్లవం, గులాబీ విప్లవాలతో దేశానికి ఆదర్శంగా నిలిచామని చెప్పారు. పల్లె ప్రగతికి నేరుగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంటే అభివృద్ధి పనులు జరిగాయని పేర్కొన్నారు. ఈ అభివృద్ధిని ముందుకు తీసుకుని వెళ్లడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. అప్పుడే తెలంగాణ మరింతగా ముందుకు వెళ్లగలదన్నారు.

# కంచుకోటలోనూ బిఆర్ఎస్ ఢమాల్

## ఉత్తర తెలంగాణలోనూ తుడిచి పెట్టుకు పోయిన పార్టీ - ఇప్పటికిప్పుడు కోలుకోవడం అంత సులవు కాదు



కరీంనగర్,జూన్11(ప్రజా మంటలు): ఉత్తర తెలంగా ఎప్పుడూ బిఆర్ఎస్‌కు కంచుకోటగా ఉండేది. మెదక్ ఇక చెప్పాల్సిన పనిలేదు. అయితే బిఆర్ఎస్ స్వయంకృతం కారణంగా ఆ పార్టీ ఎక్కడా ఉనికి లేకుండా పోతోంది. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలను చూస్తే..ఇక బిఆర్ఎస్‌కు నూకలు చెల్లాయనే చెప్పాలి. మరో ఐదేళ్ల వరకు దానికి భవిష్యత్ లేనట్లుగానే భావించాలి. నిజానికి కరీంనగర్ బీఆర్ఎస్‌కి కంచుకోట. టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి ప్రతి ఎన్నికలో సత్తా చాటింది. అంతే కాకుండా కరీంనగర్‌ని, బీఆర్ఎస్‌ను విడదీయలేని పరిస్థితి. ఇక్కడ నెగ్గితే తెలంగాణ అంతా పాజిటివ్ ఫలితాలు వస్తాయనే సెంటిమెట్ ఉండేది. 2019 ఎన్నికల నుంచి బీఆర్ఎస్ కంచుకోటకి బీటలు వారుతున్నాయి. తాజాగా జరిగిన పార్లమెంటు ఎన్నికలలొ కనీసం పోటీ కూడా ఇవ్వకుండా మూడవ స్థానానికే పరిమితం కావడం గమనార్హం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గులాబీ పార్టీ అనుకూల ఫలితాలు సాధించింది. తెలంగాణ ఉద్యమ సమయంలొ జరిగిన ఉప ఎన్నికలలో గులాబిజెండా రెపరెపలాడింది. లంగాణ ఆవిర్భావం తరువాత జరిగిన రెండు అసెంబ్లీ ఎన్నికలలో క్లీన్‌స్వీప్ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలలో తొంభై ఐదు శాతానికి పైగా ఫలితాలు సాధించింది. ఈజిల్లాలొ బీఆర్ఎస్‌కు ఇక తిరుగులేదన్న సమయంలో 2019 ఎన్నికలలో బిఅర్ఎస్ కి మొదటిషాక్ తగిలింది. తరువాత 2023 అసెంబ్లీ ఎన్నికలలో అనుకూలమైనా ఫలితాలు సాధించలేక పోయింది. కనీసం ఎంపి ఎన్నికలలొ గట్టి పోటి ఇస్తామని నేతలు భావించారు, ఈ ఎన్నికలతొ పార్టీ బలోపేతం అవుతుందని అంచనాలు వేసుకున్నారు. పోటి మాట ఏమో గాని మూడవస్థానానికే పరిమితమై బిఅర్ఎస్ శ్రేణులను తీవ్ర నిరాశకి గురి చేసింది. రాష్ట్రంలో ఒకటో రెండో సీట్లు బిఅర్ఎస్ గెలిస్తే అది కరీంనగర్‌లోనే గెలుస్తుందని నేతలు భావించారు. కానీ వ్యతిరేక ఫలితాలు వచ్చాయి?ఇక్కడ పార్టీ గట్టిగా ఉన్న కనీసం రెండవ స్థానంలో కూడా నిలబడలేదు. కరీంనగర్ పార్లమెంటు ఫరిధిలో ఏడు అసెంబ్లీలలో ఎక్కడ కూడా లిడ్ ఇవ్వలేక పోయింది?.బిఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఅర్ ప్రాతినిథ్యం వహిస్తున్న సిరిసిల్లలో కూడా లీడ్ ఇవ్వలేక పోయింది. ఇక్కడ మాత్రం రెండవస్థానంలో నిలిచింది..మరో మాజీ మంత్రి గంగుల కమలాకర్ ప్రాతినిథ్యం వహిస్తున్న కరీంనగర్ అసెంబ్లీలొ కనీస ఓట్లు కూడా సాధించలేక పోయింది. మూడవస్థానానికే పరిమితం అయ్యింది. బిఅర్ఎస్ ఎమ్మెల్యే ఉన్న హుజురాబాద్ లోకూడా మూడవస్థానానికే పరిమితం అయ్యింది. ఒకప్పుడు క్యాడర్,లీడర్ లతో బలంగా ఉన్న బిఅర్ఎస్ ఇప్పుడు మూడవస్థానానికే పరిమితం కావడంతో క్యాడర్ అంతా అయోమయానికి గురి అవుతుంది. అయితే ఇది తాత్కలిక అపజయమేనని,స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా ఏమిటో చూపిస్తామని బిఅర్ఎస్ నేతలు అంటున్నారు. అయితే దీనితో ఒరిగేదేమీ ఉండబోదు.

# గ్రంధాలయలాను ఆధునీకరించాలి

## అందుబాటులో పుస్తకాలను ఉంచాలి

## ఇంటర్నెట్ సౌకర్యం బలోపేతం చేయాలి



హైదరాబాద్, (ప్రజా మంటలు): రానురాను గ్రంధాలయాల ప్రాధాన్యం తగ్గుతోంది. ఇంటర్‌నెట్ అందుబాటులోకి వచ్చాక గ్రామాల్లో వీటిపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో కూడా గ్రంథాలయాలను ఆధునీకరించాలి. పుస్తకాల పఠనంపై ఆసక్తి తగ్గడంతో ఊరూరా గ్రంథాలయాలు నెలకొల్పాలన్న లక్ష్యం నీరుగారిపోతోంది. పోటీ పరీక్షలకు ఎల్లవేళలా పుస్తాకాలు అందుబాటులో ఉంచాలి. అయితే గ్రంథాలయాలను పటిష్టం చేసుకుంటూ, ఇంటర్‌నెట్‌ను కూడా అందుబాటులోకి చేసుకునే విదంగా చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. విదేశాల్లో గ్రంథాలయాలకు ప్రాధాన్యం ఇస్తారు. అన్నిరకాలుగా వాటిని తీర్చి దిద్దుతారు. పిల్లలకు కనీసం చదవడం, రాయడం వంటి విషయాలపై అవగాహన కల్పించాలని ఎస్.సి.ఇ.ఆర్.టి ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇటువంటి కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలి. అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూడా చిన్న,చిన్న పుస్తక మహోత్సవాలను నిర్వహించి స్థానిక రచయితలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సాహిత్యాన్ని పరిపుష్టం చేయవచ్చు.అంతెందుకు స్కూళ్ల లో కూడా గ్రంథాలయాలు అతంతగానే ఉంటున్నారు. పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర గ్రంథాలు అందుబాటులో ఉండడం లేదు. రెఫరెన్స్ పుస్తకాలు కూడా దొరకడం లేదు. డబ్బుండి కొనుక్కునే వారికి తప్ప పుస్తకాలు లేక లైబ్రరీలు నిరసించి పోతున్నాయి. అంతకుమించి నేటి విద్యార్థుల్లో పఠనాసక్తి తగ్గుతోంది. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం అవుతున్నారు. ప్రభుత్వ కళాశాలలు తగ్గడం, సామాజిక శాస్త్రాలు చదివిన వారికి తగిన ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల ఆ శాస్త్రాలపై నేటి యువత మొగ్గుచూపటం లేదు. తద్వారా సమాజంతో బంధానికి దూరమౌతున్నారు. పాఠశాలల్లో ఒకప్పుడు లైబ్రేరియన్లు వుండేవారు. ఇప్పుడు ఆ పోస్టులు భర్తీ కావడం లేదు. ఫలితంగా విద్యాలయాల్లో విద్యార్థులకు పాఠశాలల్లో లభిస్తున్న పుస్తకాలపై అవగాహన కలగడం లేదు. ఇటువంటి పరిస్థితులలో సాహితీవేత్తలు, భాషాభిమానులు, స్వచ్ఛంద సంస్థలు గ్రంథాలయ ఉద్యమాలు వంటివి మరోసారి ప్రారంభించాల్సిన అవసరం వుంది.ఈ రోజుల్లో పుస్తక ప్రచురణ కష్టసాధ్యంగా మారింది. పాలకుల నుండి కూడా పెద్దగా ప్రోత్సాహం లభించడం లేదు. కేవలం పోటీ పరీక్షల కోసం ముద్రించే పుస్తకాలకు మాత్రమే డిమాండ్ ఉంటోంది. యువతలో ఎక్కువ మంది సినీ సాహిత్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. 'యునెస్కో' అంచనా ప్రకారం ప్రతి ఐదు వేల మందికి ఒక గ్రంథాలయం ఉండాలి. మన దేశంలో కేవలం 75వేల గ్రంథాలయాలు ఉన్నాయనేది ఒక అనధికార అంచనా. గ్రంథాలయాల్లో పోస్టుల భర్తీ కూడా సక్రమంగా జరగడం లేదు. చాలా గ్రంథాలయాలను ఆధునీకరించడం లేదు. లైబ్రరీలలో పాత పుస్తకాలే దర్శనమి స్తున్నాయి. గ్రంథాలయ వారోత్సవాలని కూడా మొక్కుబడిగానే నిర్వహిస్తున్నారు. ఆ రోజుల్లోనే అయ్యంకి రమణయ్య గ్రంథాలయాల అభివృద్ధికి పది ఎకరాల స్థలాన్ని దానం చేసి 'గ్రంథాలయ ఉద్యమ పిత' గా పేరు పొందారు.

# బాబు ప్రమాణస్వీకారానికి రేవంత్‌కు అందని ఆహ్వానం

## కాంగ్రెస్ సిఎం కావడం వల్లనే దూరం పెట్టినట్లు సమాచారం



హైదరాబాద్, జూన్11(ప్రజా మంటలు): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేయబోతున్న వేళ తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం అందలేదు. కేవలం ఎన్‌డిఎ మిత్రులకు, సిఎంలకు మాత్రమే ఆహ్వానాలు అందినట్లు సమాచారం. ఈ క్రమంలో కాంగ్రెస్ సిఎంగా ఉన్న రేవంత్ రెడ్డికి ఆహ్వానం పంపలేదు. అందుకే చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అహ్వానం అందలేదు. మొదటి నుండి చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడుగా ఉన్నా రేవంత్ రెడ్డి టీడీపీలోనే ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా పని చేశారు. అనంతరం రాజకీయ అనివార్యతతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2023 డిసెంబర్‌లో రేవంత్ రెడ్డి సీఎం కాగానే చంద్రబాబు పోన్ చేసి అభినందించారు. అనంతరం జరిగిన ఏపీ ఎన్నికల్లో చంద్రబాబు ఘన విజయం సాదించారు. తాజాగా ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన చంద్రబాబుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య ఆరోగ్యకర వాతావరణం ఉండాలని, విభజన చట్టాలను స్నేహపూర్వక వాతవరణం అమలు చేసుకోవాలని ఇరువురు అబిప్రాయపడ్డారు. ఈ పరిణామాలతో తాజాగా ఏపీలో జరిగే చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి రేవంత్ రెడ్డి హాజరవుతారని అందరు అనుకున్నారు. కానీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఇప్పటి వరకు ఎలాంటి అహ్వానం అందలేదని తెలుస్తోంది. దీంతో ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రేవంత్ రెడ్డి హజరు కావడం లేదని సమాచారం. సాధారణంగా ముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారాలకు పక్క రాష్ట్రాల సీఎంలను పిలవడం అనావాయితీ. గతంలో ఏపీ సీఎంగా వైఎస్ జగన్ ప్రమాణ స్వీకారం చేసినప్పుడు తెలంగాణ సీఎంగా ఉన్న కేసిఆర్ హజరయ్యారు. కానీ ఇప్పుడు తెలుగుదేశం ఎన్డీఏ లో కీలక భాగస్వామిగా ఉండటం, తెలంగాణలో ఇండియా కూటిమిని లీడ్ చేస్తున్న కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో, ఆహ్వానం ఇవ్వలేదని తెలుస్తోంది. ఇక అటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి వస్తుండటంతో కాంగ్రెస్ ముఖ్యమంత్రులు, ఇండియా కూటమి నేతలు వేదికను పంచుకోవడం ఇబ్బందిగా మారే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే రేవంత్ రెడ్డికి ఏపీ సర్కార్ ఆహ్వానం పంపకపోవడానికి కారణమై ఉంటుందని భావిస్తున్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com